# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలంగాణ | మంగళవారం, 27 - ఫిబ్రవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 233 | పేజీలు 08 | వెల : 6/-


# టార్గెట్ రూ.10 వేల కోట్లు

- తెరపైకి మరోసారి పెండింగ్ దరఖాస్తులు
- మార్చి 31 వరకు కటాఫ్ గడువు
- ఎల్ఆర్ఎస్ కింద 25. 44 లక్షల అప్లికేషన్లు
- దేవాదాయ, వక్ఫ్, ప్రభుత్వ, కోర్టు కేసులున్న భూములకు వర్తించదని వెల్లడి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అనుమతి లేని లేఅవుట్ల క్రమబద్ధీకరణకు గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పథకాన్ని తీసుకొచ్చింది. 2020లో ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు చిన్న, మధ్య తరగతి ప్రజల నుంచి మొదలుకుని రియల్టర్ల వరకు పోటీ పడ్డారు. ఆగస్టు 31 నుంచి అక్టోబర్ 31 వరకు రెండు నెలల పాటు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను స్వీకరించారు. రాష్ట్రంలో అన్ని పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల నుంచి దాదాపు 25.44 లక్షల మంది అప్లికేషన్లు సమర్పించారు. కార్పొరేషన్లలో 4.13 లక్షలు, మున్సిపాలిటీల్లో 10.54 లక్షలు, పంచాయతీల్లో 10.76 లక్షల దరఖాస్తులు వచ్చాయి. అయితే ఈ అంశంపై పలువురు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో పథకానికి బ్రేకులు పడ్డాయి. ఎల్ఆర్ఎస్ కోసం లక్షల సంఖ్యలో ప్రజలు దరఖాస్తు చేసుకున్నారనీ, కోర్టు తుది ఉత్తర్వులొచ్చేవరకు ఎలాంటి నిర్ణయం తీసుకోమనీ, అయితే వాటిని పరిశీలించి అర్హతగల వారిని ఎంపికే చేసేందుకు అనుమతినివ్వాలని అప్పటి ప్రభుత్వంకోరింది. ఈ మేరకు కోర్టు నుంచి అనుమతి తీసున్నందున క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. మొదటి దశలో దరఖాస్తుల పరిశీలన, రెండవ దశలో స్థలాల క్రమబద్ధీకరణ అర్హత గుర్తించి సిఫారసు చేయడం, మూడో దశలో సంబంధిత అధికారి నిబంధనల మేరకు ఫీజు చెల్లించాలని నోటీసులు జారీ చేశారు. అయితే ఈ ప్రక్రియ పూర్తయినప్పటికి మూడున్నరేండ్లుగా ఎలాంటి పురోగతి కన్పించలేదు. తాజాగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ఎల్ఆర్ఎస్ పథకాన్ని తిరిగి పట్టాలెక్కించేందుకు నిర్ణయం తీసుకుంది. దరఖాస్తుదారులు మార్చి 31లోగా లే-అవుట్లను క్రమబద్ధీకరించుకనేందుకు అవకాశం కల్పించింది. దేవాదాయ, వక్ఫ్, ప్రభుత్వ భూములు, కోర్టు ఆదేశాలు ఉన్న భూములను తప్ప ఇతర లే-అవుట్ లను క్రమబద్ధీకరించనున్నట్టు సర్కార్ ఈ సందర్భంగా తెలిపింది.

మిగతా 8లో..

# దేశం యావత్తూ మోడీని కోరుకుంటోంది


- మరోమారు ప్రధానిగా మోడీ
- మీడియాతో ఈటెల రాజేందర్



సిద్దిపేట,ఫిబ్రవరి26 : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో 17 సీట్లలో పోటీ చేసి 10 సీట్లకు పైగా గెలవాలన్న లక్ష్యంతో పనిచేస్తోందని, అందుకే బీజేపీ విజయ సంకల్ప యాత్ర ప్రారంభించామని ఆ పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో బీజేపీ విజయ సంకల్ప యాత్రలో భాగంగా గజ్వేల్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని.. కానీ ఇప్పటికీ ఒక్క హామీ కూడా నెరవెర్చ లేదన్నారు. గత ప్రభుత్వంలో తెలంగాణ

మిగతా 8లో..

# 28 నుంచి ఇంటర్ పరీక్షలు



- ఉదయం 9నుంచి 12 గంటల వరకు పరీక్షలు
- పూర్తి ఏర్పాట్లు చేశామన్న బోర్డు కార్యదర్శి శృతి ఓజా

హైదరాబాద్,ఫిబ్రవరి26 : ఇంటర్ పరీక్షల సందడి మొదలు కానుంది. ఈ నెల 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్ ఎగ్జామ్స్ జరుగనున్నాయి. ప్రశాంతంగా పరీక్షల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకున్నామని ఇంటర్ బోర్డ్ సెక్రటరీ శృతి ఓజా తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా 1521 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 9, 80, 978 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాయనున్నారని చెప్పారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ స్టూడెంట్స్ 4,78, 718 మంది, ఇంటర్ సెకండ్ ఇయర్ స్టూడెంట్స్ 5,02, 260 మంది విద్యార్థులు పరీక్ష రాస్తారన్నారు. పూర్తి స్థాయిలో స్టూడెంట్ ఫ్రెండ్లీగా ఏర్పాట్లు

మిగతా 8లో..





# రైతుబంధు పేరుతో మోసం

- 20మంది రైతులు మరణించినట్లు నకిలీ పత్రాల సృష్టి
- దాదాపు 2కోట్లు కొట్టేసిన వ్యవసాయాధికారి
- ఎల్ఐసి ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు
- ఇద్దిరిని అరెస్ట్ చేసినట్లు సైబరాబాద్ సిపి వెల్లడి

వివరాలు 7లో..

# రాడిసన్ బ్లూ హోటల్ డ్రగ్స్ కేసులో పురోగతి

- పలువురు ప్రముఖులపై కేసు నమోదు



హైదరాబాద్,ఫిబ్రవరి26 : రాడిసన్ బ్లూ హోటల్ డ్రగ్స్ కేసులో పురోగతి చోటు చేసుకుంది. డ్రగ్స్ పార్టీలో పాలు పంచుకున్న పదిమంది వీఐపీలపై కేసు నమోదు అయ్యింది. ఈ మేరకు ఎఫ్ఐఆర్‌లో కీలక విషయాలు వెలుగు చూశాయి. ఇద్దరు అమ్మాయిలతో పాటు మొత్తం 9 మందిపై కేసులు నమోదు అయినట్లు తెలుస్తోంది.వ్యాపారవేత్తలు గజ్జల వివేకానంద్, అబ్బాస్, కేదార్, సందీప్‌లు.. సెలబ్రిటీ శ్వేతతో పాటు లిశి, నీల్‌పైనా కేసు నమోదు అయినట్లు తెలుస్తోంది. అలాగే.. డ్రగ్స్ సేవించిన నిర్భయతో పాటు రఘు చరణ్‌పైనా పోలీసులు కేసు నమోదు చేశారు. అబ్బాస్ దగ్గర వివేకానంద డ్రగ్స్ కొనుగోలు చేసి.. తన స్నేహితులతో పార్టీ చేసుకున్నట్లు తేలింది. వీళ్లంతా కొకైన్ పేపర్‌లో చుట్టి డ్రగ్స్ తీసుకున్నట్లు గుర్తించినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొని ఉంది. అంతేకాదు.. ఈ డ్రగ్స్ పార్టీలో మరికొంత మంది ఉన్నట్లు గుర్తించినట్లు పోలీసులు చెబుతున్నారు. సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి.. 'రాడిసన్ బ్ల్యూ హోటల్ పై స్పెషల్ ఆపరేషన్ టీం పోలీసులతో దాడి చేశాం. అక్కడ డ్రగ్స్ పార్టీ జరుగుతున్నట్లు సమాచారం రావడం తో సెర్చ్ చేశాం. అప్పటికే హోటల్ నుండి నిందితులు పరారయ్యారు . అప్పటికే అందించిన సమాచారంతో.. వివేకానంద ఇంటికి వెళ్ళాం. వివేకానంద మంజీర గ్రూప్ కి డైరెక్టర్ గా ఉన్నాడు. ఇంటికి వెళ్లిన సమయం లో పోలీసులకు విచారణకు సహకరించకుండా

మిగతా 8లో..

# ఖమ్మం నుంచే పోటీ చేస్తా

- గత ఎన్నికల్లో నాకు అన్యాయం చేశారు
- కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్ ప్రకటన



8లో..

# మోడీ, అమిత్‌షాల ముద్దుబిడ్డ కెసిఆర్

- అందుకే అవినీతి కేసులు చెల్లుచీటి
- ఇండియా కూటమి నేతలు టార్గెట్‌గా కేసులు
- కాంగ్రెస్ అధికార ప్రతినిధిఅద్దంకి దయాకర్



హైదరాబాద్,ఫిబ్రవరి26 : ఇండియా కూటమిని విచ్ఛిన్నం చేసేందుకే బీజేపీ ప్రయత్నాలు చేస్తుందని కాంగ్రెస్ అధికార ప్రతినిధిఅద్దంకి దయాకర్ అన్నారు. అందుకే కూటమి నేతలపై కేసులు పెడుతున్నారని అన్నారు. కెసిఆర్‌పై పదేళ్లలో ఒక్క కేసు పెట్టలేద న్నారు. కవిత కేసు కూడా కేవలం ఐ వాష్ లాంటిదన్నారు. సోమవారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రానికి సీఎంగా రేవంత్ రెడ్డి సరైనోడని చెప్పారు.

మిగతా 8లో..

# పదేళ్లలో వందేళ్ల విధ్వంసం



- అభివృద్ధి పేరుతో అప్పుల ఊబిలోకి రాష్ట్రం
- కుంగిపోయిన మేడిగడ్డను ఎలా బాగుచేయాలో చెప్పరు
- బిజెపి, బిఆర్ఎస్ నేతలది కాంగ్రెస్‌ను తిట్టడమే ఎజెండా
- రాష్ట్ర అభివృద్ధిలో ఈ రెండు పార్టీలది ఒకటే బాట
- మోడీనే మరోమారు ఎందుకు ఎన్నుకోవాలో చెప్పాలి
- సింగరేణి కార్మికులకు కోటిబీమా పథకం ప్రారంభించిన సిఎం రేవంత్

వివరాలు 8లో..

TIMES OF VARTHA (27-02-24)RR_times of varha main (13-2).qxd 2/27/2024 6:05 AM Page 2



## బిఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్. 17 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ లో చేరిక



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్.

ఆర్మూర్ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి,గట్టి షాక్ తగిలింది. ఆర్మూర్ మున్సిపల్ లోని 17 మంది బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఆర్మూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ మున్నుతో పాటు, ఖందేష్, సంగీత శ్రీనివాస్,వన్నెల్ దేవి,లావణ్య శ్రీనివాస్,మేడిదాల సంగీత,రవి గౌడ్,ఇట్టేడి నర్సారెడ్డి, బండారి ప్రసాద్,కొనపత్రి కవిత,కాశీరాం,లిక్కి శంకర్,ఇంతియాజ్,ఆకుల రాము,వనం శేఖర్,సుంకరి ఈశ్వర్,రంగన్న,ఆయేషా శిరిన్,(ఫయాజ్) పుత్ల బేగం (రహమాన్),నజేవీన్ సుల్తాన్ అతిక్,కొంతం మంజుల,మురళి లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరందరికీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాహిర్ బిన్ అందాన్,నిజాం సాగర్ డిస్రిబ్యూటర్ మాజీ చైర్మెన్ యాళ్లసాయిరెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిబాబా గౌడ్,మామిడిపల్లి మాజీ చైర్మెన్ జ్యోతి మారుతి రెడ్డి,గిరి,కోలా వెంకట్,అజ్జుబాయి,ఫయమ్,మీర్చ మాజీద్,సలీమ్,బాలకిషన్ మీసాల రవి,జిమ్మిఉపేందర్, రాజుబాయ్,శ్రీకాంత్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సాఫీగా జరిగేలా చూడ వలసినదిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చీఫ్ సూపెరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధి,కారుల కు సూచించారు. మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు, ఉదయం. 9. 30 గంటల నుండి మధ్యాన్నం 12.30 గంటల వరకు కొనసాగనున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఎటు వంటి చిన్న సంఘటనకు తావివ్వకుండా ఎన్నికల విధుల మాదిరేగానే అత్యంత జాగ్రత్తగా పని చేయాలని, లేని పక్షంలో చిన్న సంఘటన కూడా వైరల్ అయి విద్యార్థులకు నష్టం జరిగే అవ కాశముంటుందని హెచ్చరించారు. విధులు కేటాయించిన అధికారులు వెంటనే ఆయా పరీక్షా కంద్రాలను సందర్శించి ఫర్నీచర్, విద్యుత్, మంచినీరు, వెలు తురు వంటి మౌలిక సదు పాయాలను పరిశీలించి, ఏమైనా లోటు పాట్లు ఉంటే తెలిపితే తగు చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవడంతో పాటు పరీక్షా కేంద్రాలవద్ద ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లాలో రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు 11,962 మంది పరీక్షలు వేరాయనున్నారని, అందులో 5,834 మంది బాలురు, 6,128 మంది బాలికలని తెలిపారు. ఇందుకోసం 62 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.సి.సి. కెమెరాల నిఘాలో పరీక్షలు కొనసాగుతాయని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్, కాపీయింగ్ కు తావివ్వకుండా చూడాలన్నారు.



విద్యార్థులు పరీక్షా సమయానికి ఒక గంట ముందుగా చేరు కోవాలని, ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబడరని స్పష్టం చేశారు. హాల్ టికెట్, పరీక్ష ప్యాడ్ తో హాజరు కావా లని, ఎలక్ట్రానిక్ వాచీలు, మొబైల్ ఫోన్లు వంటి ఎలక్ట్రానిక్ గాడ్జెస్ అను మతించబడవని స్పష్టం చేశారు. మాస్ కాపీయింగ్ కు పాల్పడితే భవిష్యతు నాశనమవుతుందని , కష్టపడి చదివి ఎటువంటి ఒత్తిడులకు, ఆందోళనలకు గురికాకుండా పరీక్షలు వ్రాయాలని, విజయం వరిస్తుందని అన్నారు.పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అధికారులు తమకు ఇచ్చిన బుక్ లెట్ లోని మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ విద్యార్థులు క్రమ సం ఖ్య ప్రకారం సరిగా కూర్చునేలా చూడా లని, నిర్ధారిత సమయంలో ప్రశ్న పత్రాలు, జవాబు పత్రాలు, అందించాలని, వాటిపై విద్యార్థులు హాల్ టికెట్ సరిగ్గా వేసేలా ఇన్విజిలేటర్ సంతకం చేసేలా, కాపీయింగ్ జరగకుండా ఇన్విజిలేటర్లు భాధ్యతగా విధులు నిర్వహిం చేలా చూడాలని, ఈ విషయంలో వారికి సరైన అవగాహన కలిగించాలని చీఫ్ సూపెరింటెండెంట్లకు సూచించారు. సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో పర్య వేక్షిస్తాయన్నారు. జవాబు పత్రాలను సరిగ్గా తరలించేలా చూడాలని, పరీక్షా కేంద్రాలకు సమీపం లో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలనీ, ఘట్టి పొలిసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశిచారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖాధికారి రాజు, పరీక్షల విభాగం సహాయ కమీషనర్ లింగం, చీఫ్ సూపెరింటెండెంట్లు, శాఖాపర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో " వీరసావర్కర్ స్మృతి దివస్"

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

స్వతంత్ర సమరయోధుడు వీరసవర్కర్ వర్ధంతి సందర్భంగా బార్ అసోసియేషన్ నిజామాబాద్, న్యాయవాది పరిషత్ ఆధ్వర్యంలో స్మృతి దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవిదాస్ చందక్ మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో ఒక ఉప్పెనగ వెలిగినటువంటి వ్యక్తి వీరసావర్కర్ అని, న్యాయవాదిగా ప్రయాణాన్ని కొనసాగిస్తూ స్వతంత్ర పోరాటంలో నిబద్ధతతో అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు, అండమాన్ నికోబార్ జైల్లో కఠిన కారాగార శిక్షను అనుభవించారాన్నారు. స్వతంత్రం కోసం వీరమరణం పొందిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఇలాంటి వారిని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ టిఫిన్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేదార్, న్యాయవాద పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్ మోహన్ గౌడ్, న్యాయవాదులు బిట్ల రవి, ఉదయ్ కృష్ణ, వసంతరావు, శరత్ చంద్ర, పిల్లి శ్రీకాంత్, కేశవరావు, నారాయణ, గోవర్ధన్, రాజు వెంకటేష్, నారాయణదాసు, తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ ఐ వి రక్త పరీక్ష నిర్ధారణ



టైమ్స్ ఆఫ్ వార్త రాజంపేట

రాజంపేట మండలం కొండాపూర్ క్లస్టర్ లో పరిధిలోని విశ్వ జ్యోతి గ్రామ సంఘం ఆధ్వర్యంలో వై ఆర్ జి కేర్ వారి సహకారంతో 23 మంది లీడర్లకు హెచ్ ఐ వి రక్త పరీక్ష నిర్ధారణ క్యాంపును సోమవారం నిర్వహించారు. ఈ క్యాంపులో డి ఆర్ పి సుధాకర్, సాయిలు, కిరణ్, మరియు సీసీ కె. బాగయ్య, వి ఓ ఏ భాగ్య లక్ష్మి, గ్రామ సంఘము ఓ బి లు కవిత, సంధ్యారాణి, గ్రామంలోని మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 61 ఫిర్యాదులు



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 61 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, అదనపు కలెక్టర్ (యూ.టీ) కిరణ్మయి, జెడ్పి సీఈఓ ఉష, డీఆర్డీఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఏ.సీ.పీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అధైర్యపడకండి అండగా ఉంటా..

### జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ భరోసా

టైమ్స్ ఆఫ్ వార్తా - సదాశివనగర్

సదాశివనగర్ మండలం పద్మాజివాడి చౌరస్తాలో ఆయా గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ ను కలిశారు. సోమవారం బాన్సువాడ వెళు తుండగా మార్గమధ్యలో పార్టీ నాయకులను చూసిన ఎంపీ బీబీ పాటిల్ తన వాహనాన్ని ఆకస్మికంగా ఆపి వారితో కొద్దిసేపు మాట్లాడారు. బారాస కార్యకర్తలు అధైర్యపడవద్దని భవిష్యత్తు మనదేనని అన్నారు. కార్యకర్తలు నాయకులకు ఏ సమస్య వచ్చినా తనకు ఫోన్ ద్వారా తెలియజేయాలని సాధ్యమైనంతవరకు సమస్య పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఇప్పటికే సదాశివనగర్ మండలానికి మాజీ ఎమ్మెల్యే సురేందర్ సూచన మేరకు 50 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. సమస్యను ఉంటే తన దృష్టికి తెస్తే తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పార్టీ ఓడిపోయినంత మాత్రాన కార్యకర్తలు, నాయకులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని మళ్లీ పార్టీకి మంచి రోజులు వస్తాయన్నారు. ఈ సందర్భంగా బొంపల్లి అంబరీష్ భక్తులు తమ దేవాలయానికి మీరు చేసిన ఆర్థిక సాయం మరువలేమని అన్నారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఎంపీ ని ఘనంగా సన్మానించారు. అలాగే పద్మాజివాడి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సారెడ్డి కలిసి జాతీయ రహదారి పక్కన సర్వీస్ రోడ్డు నిర్మాణం గురించి అడిగారు.



ఇప్పటికి అధికారులకు చెప్పానని పనులు జరిగే విధంగా మరోసారి అధికారులతో మాట్లాడుతానన్నారు. మూడేగాం గ్రామానికి చెందిన లోక పెద్ద రాజిరెడ్డి ఎంపీ ని కలిసి తమ గ్రామానికి నిధులు కేటాయించాలని కోరారు. అలాగే సమస్యలు మా దృష్టికి తెండి కానీ పార్టీ పట్ల అంకితభావంతో ఉండాలని ఆయన సూచించారు. మీ సమస్యలు పరిష్కారం పూర్తిస్థాయిలో కృషి చేస్తానని త్వరలోనే జాజాల సురేందర్ తో వచ్చి మీతో కలుస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రామారెడ్డి ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో సమస్యలను వివరించారు. మహాశివరాత్రి సందర్భంగా మద్దికుంట శివాలయం వద్ద హైమాస్ లైట్ ఏర్పాటు చేయాలని ఎంపీటీసీ రాజేందర్ కోరగా వెంటనే మంజూరు చేస్తున్నానని ఎంపీ అన్నారు. ఈ కార్యక్రమంలో అంబరీశ్వర ఆలయ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి, విట్టల్ రావు,రమేష్ ,గొల్ల శంకర్, లింగంపల్లి ఆనంద్ రావు, అంజల్ రెడ్డి, లింగం తదితరులు పాల్గొన్నారు..

## యూనివర్సిటీ అభివృద్ధికి విద్యార్థి సంఘాలు కలిసికట్టుగా పనిచేయాలి

### పి.డి.ఎస్.యూ రౌండ్ టేబుల్ సమావేశంలో

### తే. యూ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పున్నయ్య



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

యూనివర్సిటీ అభివృద్ధి కోసం విద్యార్థి సంఘాలు కలిసికట్టుగా పనిచేయాలని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పున్నయ్య పిలుపునిచ్చారు.పెండింగ్ లో ఉన్న సుమారు 7000 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ లను వెంటనే విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని, యూనివర్సిటీ అభివృద్ధి కోసం ఐక్య పోరాటాల నిర్వహణ కై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ లో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ (సి) డాక్టర్ దత్త హరి, ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్షుడు ప్రసాద్, ఎమ్మెస్ఎఫ్ యూనివర్సిటీ కన్వీనర్ దినేష్ , బివిఎం యూనివర్సిటీ ఇంచార్జ్ సూరజ్ , పి డి ఎస్ యు నాయకులు ప్రిన్స్, దేవిక, రవీందర్, అక్షయ్, బిందు, అనూష, ప్రవిన, నవ్య, రాజేష్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాలి





### - ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటీ సంక్షేమ సలహాదారు షబ్బీర్ అలీ

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

నిరుపేదల జీవితాల్లో వెలుగులు తీసుకరావడమే ప్రభుత్వ లక్ష్యమని ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టిటి సంక్షేమ శాఖల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో టి ఎన్ జి ఓ ఎస్ క్యాలెండర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో అమలు చేసి ప్రజలకు ఫలాలను అందించడంలో ఉద్యోగుల పాత్ర కీలకమని, వారి పట్ల ప్రభుత్వం ఫ్రెండ్లీగా ఉంటుందని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగ జేఏసీ ప్రతినిధులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు.ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నామని,ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేసిన 317 జి.ఓ.పున:సమీక్షించుదుటకు కమిటీ వేశామన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ విధులు సక్రమంగా నిర్వర్తించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ప్రభుత్వ పథకాలు వంద శాతం అమలయ్యే విధంగా ప్రభుత్వ ఉద్యోగులు చూడాలన్నారు.ప్రజలు కట్టే పన్నుల ద్వారా జీతం తీసుకుంటున్నామని ఉద్యోగులు ఆత్మ పరిశీలన చేసుకొని,సక్రమంగా పనిచేయాలని సూచించారు. నూతన ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లో రెండు పథకాలు అమలు పరిచామని, ఈ నెల 27 న మంగళవారం నాడు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండర్ అందించే మరో రెండు పథకాలను ప్రారంభించనున్నామన్నారు. ఇప్పటికే 27 వేల ఉద్యోగాలు ఇచ్చామని, వంద రోజుల్లో 50 వేల ఉద్యోగాలు ఇవ్వనున్నామన్నారు. మాట ఇచ్చిన ప్రకారం ఏడాదిలోగా 2 లక్షలు ఉద్యోగాలు ఇస్తామని షబ్బీర్ అలీ తెలిపారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. టీఎన్ జి ఓ ఎస్, టీజీవో భవనాల నిర్మాణానికి కృషి చేస్తానని చెప్పారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ఉద్యోగులు సమిష్టిగా పనిచేసి జిల్లాను అన్ని రంగాలలో రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉండే విధంగా చూస్తున్నారని కొనియాడారు. జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమం విజయవంతం కావడానికి ఉద్యోగులు కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని ఉద్యోగ సంఘాల జేఏసీ, టీజీవో ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టి జి ఓ ఎస్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నరాల వెంకటరెడ్డి, కార్యదర్శి బి. సాయిలు, టిజివో జిల్లా అధ్యక్షుడు దేవేందర్, కార్యదర్శి సాయి రెడ్డి, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ అలుక కిషన్, ఉమ్మడి జిల్లా సమన్వయకర్త శ్రీనివాస్ రెడ్డి, అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 27-02-2024



# ఆటవిక రాజ్యం తలపిస్తున్న జనగామ

ఇంట్లోకి చొరబడి పశువులను
కొట్టినట్లు కొట్టిన వైనం
గ్రామంలో ఎందరు ఉన్న, అడ్డుకునేందుకు
ముందుకు రాలేదు
గ్రామ వీఆర్ఏల సాక్షిగా జరిగిన సంఘటన





టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

గ్రామంలో ఉన్న ఒక కుటుంబాన్ని, అదే గ్రామంలో ఉన్న 30 కుటుంబాల కురుమ కుటుంబాలు సభ్యులు ఒకేసారి తమకు భూమిని ఇవ్వడం లేదని కోపంతో బాధితుల ఇంటిపై దాడి చేసి విచక్షణ రహితంగా కొడుతూ, పశువులను ఈడ్చుకెళ్ళినట్లు గ్రామ పంచాయతీ వరకు ఈడ్చికెళ్ళి, టెంట్ వేసుకొని మేము చెప్పినట్లు వింటారా వినరా అని హింసించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇదంతా గ్రామ వీఆర్ఏల ముందు జరగడం, వారే దీనికి బాధ్యులుగా వ్యవహరించడం, చూస్తే ప్రస్తుతం మనం ప్రజాస్వామ్యంలో ఉన్నమా అటవిక రాజ్యంలో ఉన్నామా అని అనుమానాలు కలగక మానవు. ఆ గ్రామంలో చాలా మంది విద్యావంతులే కానీ ఒక కుటుంబానికి ఇంత అన్యాయం జరుగుతుంటే వారిని పశువుల కన్నా హీనంగా హింసిస్తుంటే మాత్రం ఏ ఒక్కరు కూడా వారిని అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. అంటే కుర్మా సంఘం అంటే గ్రామస్తులకు ఎంత భయం ఉందో, చివరికి అందులోని వ్యక్తి వారి నుండి తప్పించుకొని 100కు డయల్ చేస్తే పోలీసులు వచ్చారు. పోలీసులు సైతం ప్రేక్షక పాత్ర వహించారని బాధితులు ఆరోపిస్తున్నారు. బాధితుడు వారి నుంచి తప్పించుకొని కామారెడ్డి చేరుకొని న్యాయవాది వద్ద ఉండగా, గ్రామ వీఆర్ఏ అతనికి పదేపదే ఫోన్లు చేస్తూ ఎక్కడున్నావు. ఎందుకు వెళ్ళినావు అని అడగడం చూస్తుంటే ఆ కురుమ కులస్తులు, ఆ గ్రామంలో ఏ విధంగా ఆధిపత్యం చలాయిస్తున్నారో అర్థమవుతుంది. మీ తోటి వారు మీ భూమిని మాకు అమ్మారని, కాగితాలపై మీరు సంతకాలు పెట్టాలని, బీద కుటుంబాన్ని కురుమ కులస్తులు బాధించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే కామారెడ్డి జిల్లా బిబిపేట మండలం జనగామ గ్రామానికి చెందిన శివరాత్రి తులసవ్వ కు చెందిన రెండు ఎకరాల 20 గుంటల భూమి జనగామ గ్రామ శివారులోనీ సర్వేనెంబర్ 44/ఏ లో ఉంది. అట్టి భూమి విలువ ప్రస్తుతం సుమారు 20 లక్షల వరకు ఉంటుంది. అదే గ్రామానికి చెందిన కురుమ కులస్తులు కొనుగోలు చేసిన భూమి పక్కన ఉంది. ఆ భూమిని తమకు ఇవ్వాలంటూ మీ భూమిని మేము కొనుగోలు చేశామని, వారిపై దాడులు చేస్తూ సంతకాలు పెట్టాలని, వారి ఇంట్లోకి చొరబడి ఇల్లంతా బీభత్సం చేసి రక్తం వచ్చేలా కొడుతూ, పశువులను ఈడ్చికెళ్లిన మాదిరిగా గ్రామ పంచాయతీ వరకు ఈడ్చికెళ్లి, గ్రామ పంచాయతీ వద్ద టెంట్లు వేసుకుని అక్కడే వంటలు చేసుకుని ఉదయం నుండి రాత్రి వరకు తమను హింసించారని బాధితులు ఆరోపి స్తున్నారు. మేము ఎటు పారిపోకుండా మా చుట్టూ గ్రామ విఆర్ఏలను ఏర్పాటు చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. తులసవ్వ సుమారు 60 నుంచి 70 సంవత్సరాల వరకు ఉంటుంది. ఈమెకు ఇప్పటివరకు వారు కొట్టిన దెబ్బలు నొప్పులుగా ఉన్నాయంటే వారు ఏ విధంగా హింసించారో, ఆమె కొడుకు ఎల్లయ్య, కోడలు యాదవ్వను సైతం విడిచిపెట్టలేదు. ప్రస్తుతం ఆ కేసు కోర్టులో ఉన్నప్పటికీ బాధితుడు ఎల్లయ్య పై దాడులు చేస్తూనే ఉన్నారని, వీరి వల్ల తమకు ప్రాణహాని ఉందని బాధితులు ఆరోపిస్తున్నారు. తమపై దాడి చేసిన సమయంలో 100 కు డయల్ చేసిన పోలీసులు వారిపై ఎలాంటి కేసు నమోదు చేయలేధని, తామే కోర్టుకు వెళ్లి వారిపై కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఓట్ల కోసం రాజకీయ నాయకులు పట్టించుకోలేదు.ఒక కుటుంబానికి ఏ రాజకీయ నాయకులైన మద్దతు చేస్తే తమకు ఓట్లు రావేమోనని ఉద్దేశంతో రాజకీయ నాయకులు అంత మౌనంగా ఉన్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఆరోజు ను గుర్తుకు చేసుకుంటే ఇప్పటికి ఒళ్ళు జలదరిస్తుందని, ఇప్పటికీ ఆ దెబ్బలు మాకు లేస్తున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కామారెడ్డి ఎమ్మెల్యే అయిన తమకు న్యాయం జరిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం కామారెడ్డి నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి కాటి పల్లి వెంకట రమణారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారు. రమణారెడ్డి గతంలో ఉమ్మడి జిల్లా జెడ్పి చైర్మన్‌గా ఉన్న సమయంలో చాలామంది పేదలను ఆదుకున్నట్లు తమకు తెలిసిందని, ప్రస్తుతం కామారెడ్డి ఎమ్మెల్యే గెలిచిన సందర్భంగా ప్రతి గ్రామంలో ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేశారు. దీంతో తమకు ధైర్యం వచ్చిందని, ఈ విషయాలను బయటకు చెప్పినట్లు వారు పేర్కొంటున్నారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్‌లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం సందర్శించారు.రానున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్(ఎఫ్.ఎల్.సి)ప్రక్రియను ఇటీవలే నిర్వహించిన విషయం విదితమే.తాజాగా నిజామాబాద్ జిల్లాకు అదనంగా 510 బ్యాలెట్ యూనిట్లను కేటా యించారు.ఈ నేపథ్యంలో కలెక్టర్ సోమవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమక్షంలో కొత్తగా కేటాయించబడిన బ్యాలెట్ యూనిట్లను తెరిచారు.వాటి పనితీరు పరిశీలనకై ఎఫ్.ఎల్.సి ప్రక్రియ నిర్వహించేందుకు వీలుగా ఈ.సి.ఐ.ఎల్ నుండి వచ్చిన 13 మంది ఇంజినీర్లతో కూడిన బృందంతో కలెక్టర్ భేటీ అయ్యారు.బీ.యుల ప్రాథమిక పరిశీలన ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని,వాటి పనితీరును పూర్తి స్థాయిలో పరిశీలన జరపాలని సూచించారు. ఎఫ్.ఎల్.సి ప్రక్రియను కలెక్టర్ పర్యవేక్షించి,ఎన్నికల సంఘం నిబంధనలు తుచ తప్పకుండా పాటించాలని,బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా ఉప అదికారిణి కృష్ణవేణి,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్,సాత్విక్,సంతోష్,సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# నిషేధించబడిన ఈ కానో కార్పస్ చెట్లను వెంటనే తొలగించాలి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రాణానికి హానిచేసే ఈ కానో కార్పస్ చెట్లను తొలగించాలని, భవిష్యత్తులో ఆ మొక్కలను నాటకుండా చూడాలని స్టూడెంట్స్ ఫర్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందజేశారు.స్టూడెంట్స్ ఫర్ డెవలప్మెంట్ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ ఎస్. కిరణ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ చంద్రశేఖర్ వినతి పత్రం అందజేశారు. కన్వీనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ నిజాంబాద్ జిల్లాలో పలుచోట్ల ఉద్యానవనాల్లో, రోడ్లకు ఇరువైపులా రోడ్ల మధ్యలో ఈ కొనో కార్పస్ వృక్షాలను నాటడం జరిగిందనీ, ముఖ్య విషయం ఏమిటంటే నిజామాబాద్ కలెక్టర్ కార్యాలయం ప్రహరీ గోడ చుట్టూ కూడా ఈ కొనో కార్పస్ వృక్షాలను నాటడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కొనో కార్పస్ వృక్షాలను పెంచవద్దు, నాటువద్దని రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు విధించిన కూడా ఆ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారన్నారు. కొనో కార్పస్ వృక్షాలపై ప్రభుత్వం పరిశోధన చేయించాలనీ, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కొనో కార్పస్ వృక్షాలను వెంటనే తొలగించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మున్సిపల్ ప్రాంతాల్లో ఉద్యానవనాలు, పలుచోట్ల రోడ్ల మధ్యలో, గ్రామాలలో కూడా ఈ కొనో కార్పస్ వృక్షాలు ఉన్నాయన్నారు. ఈ కొనో కార్పస్ వృక్షాల వలన చాలా రకాల ఆరోగ్య సమస్యలు ఊపిరితిత్తుల వ్యాధులు, ఆస్తమా, బ్లడ్ క్యాన్సర్, మాతృత్వం కోల్పోయే అవకాశం ఉందనీ, ఈ కొనో కార్పస్ వృక్షాల గాలి పీల్చడం వలన అనర్థాలు ఉన్నాయి అని శాస్త్రవేత్తలు చెప్తున్నారని అన్నారు. ఈ వినతి పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలని కోరారు.ఈ విషయంపై అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్ తో వెంటనే మాట్లాడి ఆ వృక్షాలు తొలగించడానికి ఆర్డర్స్ రిలీజ్ చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మనోజ్ కుమార్, జిల్లా కన్వీనర్ సునీల్, కార్యకర్తలు దుర్గా దాస్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ చదువుతున్న విద్యార్థులకు తక్షణమే డిగ్రీ మెమోలు ఇవ్వాలి




టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇంటిగ్రేటెడ్ చదువుతున్న విద్యార్థులకు వెంటనే మెమోలు అందజేయాలని ఎన్ ఎస్ యు ఐ డిమాండ్ చేసింది.తెలంగాణ విశ్వవిద్యాలయంలోని అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్లో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యక్షుడు కొమిర శ్రీశైలం మాట్లాడుతూ తెలంగాణ విశ్వ విద్యాలయంలోని ఇంటిగ్రేటెడ్ చదువుతున్న విద్యార్థులకు యూనివర్సిటీలో ఉన్న అధికారులు వారి డిగ్రీ మేము ఆపడం సమంజసం కాదన్నారు. గ్రూప్ వన్ నోటిఫికేషన్ పడినందున వారి డిగ్రీ మెమోలు డిగ్రీ అయిపోయిన విద్యార్థుల మెమొలు వారివి వాళ్లకు ఇవ్వాలని, అదేవిధంగా గతంలో జరిగిన లేడ్జార్ బుక్కులో విద్యార్థులపై అక్రమంగా వేసినటువంటి బిల్లులను తక్షణమే తొలగించాలని యూనివర్సిటీ రిజిస్టర్ కు విద్యార్థులంతా అధిక సంఖ్యలో వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు మహేష్, కార్యదర్శి బాణోత్ సాగర్ నాయక్, విద్యార్థులు నవీన్, లక్ష్మణ్, వినయ్, నితీష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త రాజంపేట

రాజంపేట మండలం బస్వన్నపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులు సోమవారం స్థానిక నాయకులు ప్రారంభించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సహకారంతో గ్రామంలో సీసీ రోడ్డు పనుల నిమిత్తం నిధులు కేటాయించడంతో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు మదన్ మోహన్ రావు నిధులు కేటాయించడం పట్ల గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు ఎర్ర ప్రణీత్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు బాణాల సంజీవ రెడ్డి, ఎంపీటీసీ సుమలత, గ్రామస్తులు సంతోష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శశికాంత్ రెడ్డి, సభాకర్ రెడ్డి, మైపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, కుంట సంతోష్ రెడ్డి, మార్కం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీలో అవకాశం కల్పించి మమ్మల్ని ఆదుకోండి



టైప్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

కామారెడ్డి, సిద్దిపేట జిల్లాల బిఎస్సీ ఫిషరీస్, బీఎస్సీ ఫారెస్ట్రీ విద్యార్థులు డీఎస్సీ లో స్కూల్ అసిస్టెంట్ అర్హత కల్పించాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ కు వినతిపత్రం అందజేశారు. ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య తో కలిసి వెళ్లి తమ సమస్యలు చెప్పి గోడువెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో వారు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2012 సంవత్సరంలో ఈ కోర్సులు చేసిన విద్యార్థులకు స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్ సైన్స్ అర్హత కల్పించారు. కానీ తర్వాత ఏర్పడినటువంటి టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలను అయోమయం చేసే విధంగా అర్హత తీసేయడం జరిగిందని అన్నారు. కానీ మళ్ళీ ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం తమ గోడు వినిపించుకొని అర్హత కలిగిన వారికి న్యాయం చేయాలని వారు కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని అన్నారు..

## అభివృద్ధితోపాటు అవార్డులు తెస్తున్న కార్మికులపై వివక్ష సరికాదు

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య
ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ముట్టడి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న హమాలి ఆకస్మికంగా పనిచేస్తున్న సందర్భంలో చనిపోవడంతో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హమాలి, చాట, దడువాయి, గుమస్తాల సంఘాల ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ బందు నిర్వహించి కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ద్వారా లైసెన్స్ లు పొందిన కార్మికులు మార్కెట్ యార్డు అభివృద్ధి కోసం రైతులకు సేవ చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకోచ్చి నిజామాబాద్ మార్కెట్ యార్డ్ ను దేశంలోనే ఉత్తమమైన మార్కెట్ యార్డ్ గా అవార్డు రావడానికి కారణమైన మార్కెట్ యార్డు కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. కార్మికులకు 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, పి ఎఫ్,ఈ ఎస్ఐ, సౌకర్యాలను కల్పిస్తూ వారికి రక్షణ కల్పించాలని కార్మికుల శ్రమ ద్వారా వందల కోట్ల రూపాయల ఆదాయం వస్తున్న మార్కెట్ యార్డ్ కార్మికుల సంక్షేమం కోసం మాత్రం నయా పైసా ఖర్చు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. కార్మికులకు ఈ నెల 12 నుంచి పెంచాల్సిన రేట్లను వెంటనే పెంచి అమలు చేయాలని చనిపోయిన కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పై సమస్యలపై సానుకూలంగా స్పందించిన కార్యదర్శి రాతపూర్వకంగా చనిపోయిన కార్మికుని ఆదుకుంటామని ఇతర సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పి. నర్సింగరావు హమాలి యూనియన్ అధ్యక్షుడు సాయిలు, కోశాధికారి నరేష్, దడువై యూనియన్ అధ్యక్షుడి శ్రీనివాస్, నాయకులు అంబదాసు, కిషన్ గౌడ్, రాజు, వెయ్యి మంది కార్మికులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మార్కండేయ ప్రాణ ప్రతిష్ట మహోత్సవాలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాదు నగరంలోని కోటగల్లి మార్కండేయ మందిరంలో శ్రీ భక్త మార్కండేయ ప్రాణప్రతిష్ట మహోత్సవాలు రెండవ రోజు సోమవారం కూడా ఘనంగా జరిగాయి. ఉత్సవాలలో భాగంగా సోమవారం శతాధిక ప్రతిష్టాపనాచార్యులు చౌట్ పల్లి గంగాప్రసాద్ దీక్షితులు పౌరోహిత్యంలో కర్మణ పున్యహావచనం, స్థాపిత దేవతా హోమములు, యంత్రన్యాసములు, ధాన్యధివాసము కార్యక్రమాలు నిర్వహించారు. జలాదివాసములో ఉంచిన దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. పెద్దయెత్తున తరలివచ్చిన భక్తులు హోమగుండాల చుట్టూ తిరిగి పూజలు చేశారు. వేలాదిగా తరలివచ్చిన భక్తుల కోసం అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు దీకొండ యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్గం హన్మాండ్లు,నగర పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుజ్జేటి వెంకటనర్సయ్య,నగర పద్మశాలి సంఘం బాధ్యులు గంట్యాల వెంకట్ నర్సయ్య, దాసరి గుండయ్య, కైరంకొండ విఠల్, బింగి మోహన్, మందిర కమిటీ చైర్మెన్ దేవదాస్, రాపెల్లి గురుచరణ్, గుడ్ల భూమేశ్వర్, బల్ల లక్ష్మిబాయి, సిలివేరి శంకర్, చింతల గంగాదాస్,బూస శ్రీనివాస్, జె. సత్యపాల్, తుమ్మ నాగభూషణం, అంకం రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి పిఎసిఎస్ చైర్మన్ సదాశివరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధిరాములు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ మెంబర్ ఇర్షాద్, సాగర్ రెడ్డి, రారెడ్డి, రాములు, భాస్కర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
27-02-2024



## ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు .... ఎస్సై మోహన్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త బిచ్కుంద.

బిచ్కుంద మండలంలోని పుల్కల్ గ్రామంలో గల మంజీరా పరివాహక ప్రాంతం నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 5 దు ట్రాక్టర్లను ఆదివారం రాత్రి పెట్రోలింగ్ సమయంలో పట్టుకున్నట్లు బిచ్కుంద సబ్ ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఎంతటి వారైనా తమ ఆధీనంలో తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు.

## దేశ ప్రధాని నరేంద్ర మోదీ పర్చువల్ గా ఓవర్ బ్రిడ్జ్ శంకుస్థాపన

### దేశవ్యాప్తంగా 553 రైల్వే స్టేషన్లు,1500 వందల ఓవర్ బ్రిడ్జిలు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

అభివృద్ధిలో భాగంగానే రైల్వే ఆర్వోబీ ల నిర్మాణాలు చేపడుతున్నామని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు.అమృత్ భారత్ స్టేషన్ లో భాగంగా బోధన్ పట్టణంలోని గాంధీపార్కు రైల్వే స్టేషన్ సమీపంలో ఆర్వోబీ నిర్మాణ పనులకు సోమవారం ప్రధాని నరేంద్ర మోదీ పర్చువల్ గా శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తో కలిసి ఎంపీ ధర్మపురి అర్వింద్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడారు. బోధన్ లో ఆర్వోబీ పనులకు ప్రధాని పర్చువల్ గా శంకుస్థాపన చేశారని తెలిపారు. బోధన్ ఆర్వోబీ నిర్మాణ పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మావతి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, అడ్లూరి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి, పిట్ల సత్యం, శ్రీకాంత్ గౌడ్ నాయకులు తదితరులు ఉన్నారు.

## పుష్కర బ్రహ్మోత్సవాలా సందర్భముగా ఎదురుకొలు ఉత్సవం.



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండల మామిడిపల్లి గ్రామ శివారులోగల అపురూప వెంకటేశ్వర ఆలయ పుష్కర బ్రహోత్సవాల సందర్భముగా,సోమవారం అశ్వవాహనము,ఎదురుకొలు ఉత్సవం,ఆలయకమిటి ఆధ్వర్యంలో ఆలయ వేద పండితులు నిర్వహించారు.ఉదయం 8-00 నుండి శాంతి పాఠము,వేదాది విన్నపములు, ద్వారతోరణ ద్వాజఆరాధన, మూర్తి కుంభ ఆరాధన,హయగ్రీవ ఇష్టి, పంచాసూక్త హెూమం, పూర్ణహుతి, నివేదన, బలిహరణ, నీరజనం నిర్వహించారు.అక్కగే సాయంత్రం 5-30 గం" నుండి శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, యాగశాలార్చనలు, పూర్ణహుతి అశ్వవాహనను ఎదుర్కోలు, ఉత్సవం, నివేదన, బలిహరణ, మంగళాశాశనం నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఆలయాకమిటి ఛైర్మెన్ అమృత లత రెడ్డి, నెల్లుట్ల రమాదేవి, వి ప్రభాదేవి,వసంత, కవిత,తారా చౌదరి, లలిత దేవి,విజయ,చిన్నవ్వ,జయ,చంద్రశేఖర్ రెడ్డి,లలిత,నరహరి,అరుంధతి,మంజుల,పాల్గొన్నారు,

## అన్ని యూనియన్లతో సమావేశాలు నిర్వహించండి

### ఎస్సిఈయు (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి యాజమాన్యం సింగరేణిలో గెలిచిన సంఘాలకు గుర్తింపు పత్రం ఇచ్చి వారితోనైనా సమావేశాలు నిర్వహించాలని లేదా అప్పటి వరకు అన్ని యూనియన్లతో సమావేశాలు నిర్వహించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు డిమాండ్ చేశారు. సోమవారం సింగరేణి సిఎండి కి, సింగరేణి డైరెక్టర్లకు, సెంట్రల్ లేబర్ కమీషనర్ (సిఎల్సి) కు డిప్యూటీ సెంట్రల్ లేబర్ కమీషనర్ (డివై సిఎల్సి) లకు లేఖను పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత డిసెంబర్ 27న సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరిగినప్పటికీ ఇప్పటివరకు యాజమాన్యం గెలిచిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు అధికారికంగా గుర్తింపు పత్రం ఇవ్వనందున కార్మికుల పలు అపరిష్కృత సమస్యలు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. డిప్యూటీ సిఎల్సి వద్ద చేసుకున్న ఒప్పందం ప్రకారం రెండు సంవత్సరాల కాల పరిమితో గెలిచిన సంఘాలకు గుర్తింపు పత్రం ఇచ్చేంతవరకు అన్ని యూనియన్లతో యాజమాన్యం కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారానికై వెంటనే సేఫ్టీ, మైన్స్ కమిటీ సమావేశాలతో పాటు స్ట్రక్చరల్ కమిటీ సమావేశాలు అధికారంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## నేతకానీ ల కుల ధృవీకరణ పత్రాన్ని సవరించండి

### ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం

### నేతకాని మహర్ సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జ్ సునార్కర్ రాంబాబు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

నేతకాని కులుస్తులకు కుల ధ్రువీకరణ పత్రం జారీచేసేటప్పుడు అన్ లైన్ లో నేతకాని కి బదులుగా నెట్ కాని గా వస్తుందని, దీనిని సవరించాలని నేతకాని మహర్ సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జ్ సునార్కర్ రాంబాబు కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం రాంబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో 20 లక్షల పై చీలుకు నేతకాని కులస్తులు ఉన్నారని, వారు కుల ధ్రువీకరణ పత్రాన్ని తీసుకుంటే అన్ లైన్ లో నేతకానీ బదులుగా నెట్ కానీ వస్తుందన్నారు. దీంతో పిల్లల పాఠశాల, కళాశాలలో కుల ధృవీకరణ పత్రంలో నెట్ కానిగా,టిసి లలో మాత్రం నేతకానీ గా రాస్తున్నారని, రెండిటికి తేడా ఉండటం వలన విద్యార్థుల భవిష్యత్తు అగామ్య గోచరంగా ఉందని వివరించారు. చదువుకునే విద్యార్థులకు, ప్రభుత్వ ఉద్యోగం పొందాలనుకునే వారికి దీంతో అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. నేతకానీ లకు కుల ధ్రువీకరణ పత్రం జారీ చేసేటప్పుడు ఆన్లైన్లో హెచ్ఏ పదాలు రావడంలేదని సూచించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి నేతకానీ లకు కుల ధ్రువీకరణ పత్రం జారీ చేసేటప్పుడు సవరించి, నేతకానీ గానే కుల ధృవీకరణ పత్రం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు కొండగొర్ల శ్రీనివాస్, కామెర దుర్గారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల పట్ల కెసిఆర్ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించింది




### అసోసియేషన్ అధ్యక్షుడు కే. రామ్మోహన్రావు


### పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలనీ అసోసియేషన్ తీర్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం జులై 23 నుంచి 30% ఫిట్మెంట్ తో పి అర్ సి నీ వెంటనే ప్రకటించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ నిజామాబాద్ డివిజన్ కమిటీ సమావేశం సోమవారం ఏకగ్రీవంగా తీర్మానించింది. డివిజన్ అధ్యక్షులు శిర్ప హనుమాన్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్ రావు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల పట్ల నిరంకుశంగా వ్యవహరించిందని, డీఏలు విడుదల చేయకుండా, ఇంటీరియం రిలీఫ్ ను నామ మాత్రంగా ప్రకటన చేయటం దుర్మార్గమని ఆయన అన్నారు. హెల్త్ స్కీమును నగదురహితంగా అన్ని ఆసుపత్రులలో అమలు చేయాలని జిల్లా కోశాధికారి ఈవి యల్ నారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా కార్యదర్శి మదన్ మోహన్ మాట్లాడుతూ పెండింగులో ఉన్న నాలుగు డిఏలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నూతన డివిజన్ కమిటీ ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శిర్ప హనుమాన్లు, కార్యదర్శిగా ప్రసాద్ రావు, కోశాధికారిగా రాధా కిషన్, 9 మందితో కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఇంకా జిల్లా గౌరవ అధ్యక్షుడు శాస్త్రుల దత్తాత్రేయరావు, జిల్లా నాయకులు సుదర్శన్ రావు, జార్జ్, దీన సుజనా, బేబీ, లావు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలి

### రైతులపై చేస్తున్న కాల్పులు ఆపాలి...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

కేంద్ర ప్రభుత్వం రైతులపై చేస్తున్న కాల్పులు ఆపాలని అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బోధన్ ఆర్డీవో కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు. చలో ఢిల్లీ వెళుతున్న రైతుల పైన పోలీసుల లాఠీ చార్జీలు, వాయు గోళాలు, రబ్బర్ తూటాలతో చేస్తున్న దమన కాండను ఆపాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలను తీసుకురావడం జరిగిందని, గత సంవత్సరంలో వెనక్కి తీసుకుంటుమాని మోడీ పత్రికా సాక్ష్యంగా తెలిపారన్నారు. పండించిన పంటలకు ఎంఎస్పీ మద్దతు ధరను ఇవ్వాలని పేర్కొన్నారు. రైతులు అతివృష్టి అనావృష్టితో ఒకపక్క దళారులతో నష్టపోతున్నారని వాపోయారు. స్వామినాథన్ సిఫారస్ కు అమలు చేయాలని డిమాండ్ తో వెళ్తున్న రైతులను హర్యానా, పంజాబ్ రాష్ట్ర సరిహద్దుల్లో వెళ్లకుండా రోడ్డులపై ఇనుప మేకులు పెట్టి ఆటంకం కలిగిస్తున్నారని ఆరోపించారు. పోలీస్ లు వాయుగోలాలు, రబ్బరు తూటాలతో దేశానికి అన్నం పెట్టే రైతును వెళ్ళకుండా అడ్డుకోవడం సరికాదని రైతులకు న్యాయమైన గ్యారెంటీ చట్టాలను తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుమ్ముల గంగాధర్, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి షేక్ నసీర్, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం బోధన్ మండల ప్రధాన కార్యదర్శి సుల్తాన్ సాయిలు, అఖిలభారత ప్రగతిశీల కార్మిక సంఘం బోధన్ మండల కార్యదర్శి సీతారాం, నాయకులు రవి, శ్రీపతి మల్లేష్, సిద్ధ పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి నూతన తహసిల్దార్ గా చామల రమణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి మండల కేంద్రానికి నూతన తహసీల్దారుగా చామల రమణారెడ్డి కీలక పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం పత్రిక విలేకరులు శాలువాతో సన్మానించారు. తదనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కుల, ఆదాయ ధ్రువ పత్రాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ చేసి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు. సిబ్బంది అందరూ తమ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల పత్రిక విలేకరులు ఓరుగంటి సుభాష్, పల్ల సత్యనారాయణ, జలగం అంజయ్య ఎనగందుల అశోక్, పోతరాజు వెంకన్న, అబ్బగాని వేణు, అక్కినపల్లి రాములు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న బోరు బండి...

### అక్కడికక్కడే మృతి చెందిన మారుతి.



టైమ్స్ ఆఫ్ వార్తబి బిచ్కుంద.

కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందారు. జుక్కల్ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన గైక్వాడ్ మారుతిబైక్ పై పెద్ద ఏడిగివెళ్తుండగా వెనక నుంచి బోర్ వెల్ వాహనం ఢీకొట్టింది. దీంతో మారుతి అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి విషయం తెలుసుకున్న జుక్కల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. పూర్తి వివరాలు తెలవలసి ఉంది.

## తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ భవన కార్యాలయం ప్రారంభించిన

### తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్

### తన ఉద్యమ సహచరుడి కూతురు పెళ్లికి రెండు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించిన మందుల సామేల్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి మండల కేంద్రంలో సోమవారం నాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ భవన కార్యాలయానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కటింగ్ చేశారు. తదనంతరం శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన పుల్లూరి దేవేందర్ కూతురి వివాహానికి రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు ధాన్యాన్ని మార్కెట్ ద్వారా కొనుగోలు చేయాలని అన్నారు. ఇది పేద రైతుల ప్రభుత్వం అని అన్నారు.ఈసారి ధాన్యాన్ని ఐకెపి సెంటర్ల ద్వారా కొనుగోలు చేస్తామన్నారు. రైతులను రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క లక్ష్యమన్నారు. కేటీఆర్ నీ అయ్యా నిన్ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించి ఉంటే టిఆర్ఎస్ కు వచ్చిన అయితే 39 సీట్లలో 30 సీట్లు గాలికి పోయి 9 సీట్లు టిఆర్ఎస్ ప్రభుత్వానికి వచ్చేవి అని ఎద్దేవా చేశారు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 14 సీట్లకు 14 సీట్లు కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని చెప్పారు. ప్రజా జీవిత నుండి వచ్చిన రేవంత్ రెడ్డి పటిష్టమైన నాయకత్వనా, పటిష్టమైన వ్యవహారం అని కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, ఎమ్మార్వో రమణారెడ్డి, నూతన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, మద్ది కృష్ణమూర్తి, పెండెం రామ్మూర్తి, ఉప్పుల రాంబాబు, వీరబోయిన గంగరాజు,తుంగతుర్తి మార్కెట్ కార్యదర్శి దైద సురేష్ కుమార్ జిల్లా మార్కెట్ అధికారి నాగేశ్వర శర్మ మార్కెట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కరుణాకర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ అశోక్ మరియు మార్కెట్ సిబ్బంది రమేష్ లింగరాజు, నసీమా, సురేష్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
27-02-2024
5

# విధి నిర్వహణతో పాటు క్రీడల్లో రాణించడం అభినందనీయం

**జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. వి. దుర్గాప్రసాద్**

**మాస్టర్స్ అథ్లెటిక్స్ మెడల్ విన్నర్స్ కు డిఈఓ ప్రశంసలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



ప్రభుత్వ విద్య రంగంలో వ్యాయామ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించడంతోపాటు రాష్ట్ర, జాతీయ స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో మెడల్స్ సాధించడం అభినందనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. వి. దుర్గాప్రసాద్ అన్నారు. గత డిసెంబర్ నెలలో హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో, ఈనెల 8 నుంచి 11వ తేదీలలో అదే వేదికగా జరిగిన జాతీయస్థాయి నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని వివిధ అంశాలలో ఆయా వయోపరిమితులలో జిల్లాకు అత్యధిక మెడల్స్ సాధించి జిల్లా ఖ్యాతిని చాటుతున్న మెడల్స్ విన్నర్స్ తో నిజామాబాద్ మాస్టర్ అథ్లెటిక్స్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శీను నాయక్, ప్రధాన కార్యదర్శి బద్దం గోపిరెడ్డి, నిర్వహణ కార్యదర్శి కే. వీ. కిరణ్ కుమార్ సారధ్యంలో నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలోని పలు పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు పతకాల సాధనలో ఉత్సాహాన్ని కనపరచడం పట్ల వారికి, జిల్లా క్రీడా కారులకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఇదే స్ఫూర్తి తో రాణించి జిల్లాకు, విద్యాశాఖకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పతక గ్రహీత వ్యాయామ ఉపాధ్యాయులు ఇందిరా, అనురాధ, ప్రతిభ, కవిత, క్రీడాకారులు లక్ష్మీ, శ్రీ కుమార్, ప్రమీల పాల్గొన్నారు.

# కొమరయ్య కుటుంబానికి సహాయం అందించిన కురుమ సంఘం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణం మల్లికార్జున నగర్ లోని గుడిసె కొమురయ్య ఇల్లు ఇటీవల విద్యుత్ ఘాతంతో దగ్ధం కావడంతో స్పందించిన కురుమ సంఘం నాయకులు కొమురయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. సోమవారం కొమురయ్య నివాసాన్ని సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం, పట్టణ అధ్యక్షుడు గడ్డం రాజు ఆధ్వర్యంలో జిల్లా, పట్టణ నాయకులు సందర్శించి, కొమురయ్య కుటుంబానానికి ధైర్యం చెప్పి, 9200 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం మాట్లాడుతూ, కొమురయ్య కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, ప్రభుత్వం తరపున రావలసిన ఇన్సూరెన్స్, ఆర్థిక సహాయం కొరకు సైతం కృషి ఇస్తామని తెలిపారు. కొమురయ్య కుటుంబానికి సహాయం అందించడానికి ముందుకు వచ్చిన కుల బాంధవులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కులస్తులకు ఎవరైనా ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తప్పక వారికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొంగొంట మధు, జిల్లా యువత అధ్యక్షుడు వేనంక శ్రీనివాస్, జిల్లా నాయకులు పెద్దల సత్యనారాయణ, గడ్డం రాజు, పెద్దల కుమార్, మీసా కుమార్, కదారి కుమారస్వామి పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా వాణిలో వచ్చిన పిర్యాదులను అధికారులు వెంటనే పరిష్కరించాలి

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి



ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను అధికారులు పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని 25 నెంబర్ గదిలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 50 వినతులు స్వీకరించారు. ఇందులో ప్రధానంగా ధరణికి సంబంధించి 26, గ్రామ పంచాయతీ 9, సర్వే ల్యాండ్ రికార్డ్ నాలుగు, మునిసిపల్ 3, ఎస్పీ, హౌసింగ్, డీఆర్డీవో రెండు చొప్పున, విద్యుత్తు, డిఎం అండ్ హెచ్ఓ ఒకటి చొప్పున ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆస్తి తగాదాలకు సంబంధించి కోర్టును ఆశ్రయించాలని, కోర్టు తీర్పును అమలు చేస్తామని ఫిర్యాదీదారులకు సూచించారు. ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను శాఖల వారీగా స్వీకరించి, పెండింగ్ లో పెట్టకుండా వాటి పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలని, తీసుకున్న చర్యలపై ఫిర్యాదీదారుకు తెలపాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదీదారులకు ఈ.వి.ఏం. ద్వారా ఓటింగ్ వేయు విధానంపై డెమో ద్వారా అధికారులు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఏఒ మసూర్ అహ్మద్, సూపరిండెంట్ ప్రేమ్ కుమార్, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామికి స్వర్ణఖడ్గ బహుకరణ

**పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ**


టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఇందూర్ పట్టణం అయ్యప్ప మందిరంలో శ్రీ శ్రీ జగత్ గురు శంకరచర్య విద్యారణ్య భారతి హంపి పీఠదిపతులచే నిర్వహించిన చండిహోమం లో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం పూజ కార్యక్రమంలో పాల్గొని అనంతరం స్వామివారికి స్వర్ణఖడ్గం బహుకరించారు. ఈ సందర్బంగా ధన్పాల్ మాట్లాడుతు ఈ పుణ్య కార్యంలో భాగం కావడం సంతోషంగా ఉందన్నారు. హర హర సుతుని ఆశీర్వాదంతో ఇందూర్ ప్రజలందరు సుఖసంతోషాలతో, అష్టఐశ్వర్యలతో, ఆరోగ్యంగా ఉండాలని వేడుకున్నారు. ఈ మహా కార్యాన్ని తలపెట్టి, విజయవతంగా పూర్తి చేసిన ఆలయ కమిటి, భక్తులందరికి శుభాకాంక్షలు తెలిపారు. స్వర్ణఖడ్గనికి ధన్పాల్ తన వంతుగా ఐదు లక్షల రూపాయలు స్వామివారి స్వర్ణఖడ్గనికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మేయర్ దండు నీతూ కిరణ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, అసెంబ్లీ కన్వినర్ లింగం, భక్తవత్సలం, ఆలయ కమిటీ చైర్మన్, సురేష్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహకారంతో సిసి రోడ్లు నిర్మాణం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



గోవిందాపురం(ఏ)గ్రామంలో సోమవారం వెంకట్ రావమ్మ ఇంటి వద్ద నుండి షేక్ ఫకీర్ సాహెబ్ ఇంటివరకు 54 మీటర్లు,ఓటు రోశయ్య ఇంటి వద్ద నుంచి షేక్ నాగుల్ ఇంటి వరకు 60 మీటర్లు, స్థానిక ఎస్సీ కాలనీ బడుగు లక్ష్మి ఇంటి వద్ద నుంచి మరీదు వెంకటేశ్వర్లు ఇంటి వరకు 45 మీటర్లు సుమారు ఆరు లక్షల సీసీ రోడ్లు మంజూరు చేయడంతో నిర్మాణపనులకు ఎంపిటిసి పారా శ్రీదేవి, గ్రామ మాజీ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు తో కలిసి శంఖుస్థాపన చేశారు. ఆళ్లపాడు నుండి గోవిందాపురం మీదుగా ఆంధ్ర బోర్డర్ వరకు రెండు కోట్ల 90 లక్షల రూపాయల తారు రోడ్డు,గోవిందపురం(ఏ)ఎస్సీ కాలనీ నుంచి మోటమర్రి గ్రామం వరకు నాలుగు కోట్ల 20 లక్షలు కు రోడ్డు మంజూరు చేసినట్లు గ్రామ నాయకులు తెలిపారు.గ్రామ అభివృద్ధి కోసం భారీ ఎత్తున నిధులు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి గ్రామ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో గోవిందపురం ఎంపీటీసీ పారా శ్రీదేవి,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాగం పాపారావు, గ్రామ మాజీ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు,మండల కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరావు,గ్రామ కార్యదర్శి పరశురాం,పారా వెంకట మోహన్ రావు,గోవిందాపురం ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాల్గోన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలి

**అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 26 నుంచి మార్చి 1 వరకు నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. వారోత్సవాలను పురస్కరించుకుని లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రూపొందించిన గోడప్రతులను సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.., "మేక్ ఎ రైట్ స్టార్ట్: బికమ్ ఫైనాన్షియల్లీ స్మార్ట్" అనే థీమ్ తో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహించనున్నామని అన్నారు. ప్రధానంగా 'పొదుపు, చక్రవడ్డీ శక్తి' పై విద్యార్థులకు వ్యాస రచన పోటీల తో పాటు స్లోగన్లు, డిజిటల్, సైబర్ భద్రత, పోస్టర్ రూపకల్పన అనే అంశా లపై పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. విజేతలను రాష్ట్ర స్థాయికి పంపుతామన్నారు. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 27న జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానం నుండి ప్రగతి హాస్పిటల్ వరకు 2కె నడక, 28 న ఆర్థిక అక్షరాస్యత శిబిరం, 29 న అన్ని పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులతో సమావేశమై ఆర్థిక అక్షరాస్యత ప్రాముఖ్యతపై ప్రసంగాలు, కార్యక్రమాలు ఉంటాయని ఎల్.డీ.ఎం వివరించారు. పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (యూ.టీ) కిరణ్మయి, జెడ్పి సీ.ఈ.ఓ ఉషా తదితరులు పాల్గొన్నారు.

# బీజేపి విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేయండి




**బిజెపి మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి.**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లందలో సోమవారం మండల ప్రజలకు, బిజెపి కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు బిజెపి విజయసంకల్ప యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు రాయపురపు కుమారస్వామి విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపే ధ్యేయంగా తెలంగాణలో ప్రారంభమైన విజయసంకల్ప యాత్ర కాకతీయ భద్రకాళి క్లస్టర్ యాత్ర భద్రాచలంలో ఫిబ్రవరి 25న ప్రారంభమై, 29న సాయత్రం 6గంటలకు వర్ధన్నపేట మండలంలో ప్రవేశించి, ఉప్పరపెల్లి క్రాస్ నుండి వర్ధన్నపేట మండల కేంద్రంలోకి ర్యాలిగా బయలుదేరి స్వామీ వివేకానంద సెంటర్ లోజరిగే బహిరంగ సభలో పాల్గొని, సభను విజయవంతం చేయాలని బీజేపి కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అందరూ పార్టీలకు అతీతంగా ప్రధాని నరేంద్ర మోదీకి మద్దతు తెలుపుతూ ప్రజలందరు భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపి జిల్లా ఉపాధ్యక్షులు నాంపల్లి యాకయ్య, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు సట్ల బిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కృష్ణమూర్తి, మండల ఉపాధ్యక్షులు న్యాలం సాయిలు, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు కర్క సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్యంపై అశ్రద్ధ వహించదు

**ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రమేష్**




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రజలందరూ ఆరోగ్యంపై అశ్రద్ధ వహించద్దని, ఎలాంటి జ్వర లక్షణాలు ఉన్నా ప్రభుత్వ వైద్య సిబ్బందిని కలిసి, వైద్య పరీక్షలు చేయించుకుని, చికిత్స పొందాలని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రమేష్ తెలిపారు. పట్టణంలోని మారుతి నగర్ లో డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో సోమవారం మెడికల్ క్యాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా జ్వరంతో బాధపడుతున్న వారికి రక్త పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా మధుమేహం, రక్తపోటు ఉన్న వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా మారుతి నగర్ లో ఇంటింటికి వెళ్లి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ గంగాధర్, ఏఎన్ఎం లు పద్మావతి, రాజేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ రమేష్, ఆశా వర్కర్లు దేవిక, సునీత తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
27-02-2024
6

# శిథిలావస్థకి చేరుకున్న అంగన్వాడీ కేంద్రం

## రైతు వేదికలో ఆశ్రయం పొందుతున్న పిల్లలు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



బోనకల్ మండల పరిధిలోని గోవిందాపురం(ఏ) గ్రామంలోని అంగన్వాడి భవనం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో ప్రతిరోజు అంగన్వాడి కి హాజరవుతున్న చిన్నారులకు కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు నాడు నిర్మించిన రైతు వేదికలోకి అంగన్వాడి కేంద్రాన్ని తరలించారు. బాగం నాగేశ్వరరావు చిన్నారులకు హార్లిక్స్, పండ్లు అందజేశారు. గది పైపెచ్చులు ఊడి పడుతుం డటంతో చిన్నారులు భయాందోళనకు గురవుతున్నారనీ అంగన్వాడి టీచర్ లక్ష్మీ తెలిపారు. అంగన్వాడీ కేంద్రం పూర్తిగా శిథిలావస్థలో ఉందని,గతంలో పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. దీంతో చేసేదేమీ లేక కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు ను ఆశ్రయించగా నాడు వారు నిర్మించిన రైతు వేదికలో అంగన్వాడీ కేంద్రాన్ని నడుపుకోవాలని సలహా ఇచ్చినట్లు చెప్పారు. అంగన్వాడీ భవన మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేయాలని ఆళ్లపాడు ఎంపిటిసి పారా శ్రీదేవి భట్టి విక్రమార్కని కోరారు. 2019లో సుమారు నాలుగు లక్షల రూపాయల ఖర్చుతో సొంత స్థలంలో ఆయన ఈ వేదికను నిర్మించారు. ప్రస్తుత రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ రైతు వేదికను ఆనాడు ప్రారంభించారు. నాటినుండి నేటి వరకు గ్రామ ప్రజలు పలు విధాలుగా ఈ వేదికను ఉపయోగించుకుంటున్నారు. ఇప్పటికైనా సంక్షేమ శాఖా అధికారులు స్పందించి నూతన అంగన్వాడీ కేంద్రాన్ని మంజూరు చేయాలని పిల్లల తల్లిట్లదండ్రులు కోరుకుంటున్నారు.

# ఎమ్మెస్సీ ఎన్విరాన్మెంటల్ సైన్స్ అభ్యర్థులకు అవకాశం కల్పించండి

టైమ్స్ ఆఫ్ వార్త - చండ్రుగొండ

తెలంగాణ నిరుద్యోగుల జేఏసీ ఇటీవల సింగరేణి కాలరీస్ ద్వారా విడుదల చేసిన నోటిఫికేషన్లో జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎమ్మెస్సీ ఎన్విరాన్మెంటల్ సైన్స్ పూర్తి చేసిన అభ్యర్థులకు కూడా అవకాశం కల్పించాలని సింగరేణి సిఎండికి రాష్ట్ర ప్రభుత్వానికి మా నిరుద్యోగుల జేఏసీ తరపున కోరుకుంటున్నాము. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు అవుతున్నది పది సంవత్సరాల తర్వాత సింగరేణి కాలరీస్‌లో జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ అయినది. కానీ నోటిఫికేషన్ లో ఎంఎస్సీ ఎన్విరాన్మెంట్ సైన్స్ పూర్తి చేసిన అభ్యర్థులకు కూడా అవకాశం కల్పిస్తే బాగుంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మరియు సింగరేణి సంస్థకు విద్యార్థులు జేఏసీ తరపున కోరుకుంటున్నాము తెలిపారు.

# విద్యుత్ షాక్ కి గురై రైతు మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన సంఘటన నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లే గ్రామంలో సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మట్టగజ్జి అవిలయ్య (48) తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి మోటర్ ఆన్ చేయడానికి ప్రయత్నించగా విద్యుత్ తీగలు కాలికి తగలడంతో విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు. ప్రభుత్వం మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. గ్రామం లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# కౌన్సిలర్ పదవులకు రాజీనామా చేసి ఇంకో పార్టీలో చేరాలి

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి



బిఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన కౌన్సిలర్లు పార్టీ మారాలనుకుంటే కౌన్సిలర్ పదవులకు రాజీనామా చేసి వేరే పార్టీలో చేరాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ.. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన వైస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, ఇద్దరు కౌన్సిలర్లు సంధ్యారాణి అశోక్ కుమార్, సంతోష్ రాథోడ్ వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్లు రాధ బాలకృష్ణ, లక్ష్మమ్మ రామ్ రెడ్డి, శ్వేత పాండురంగారెడ్డి, శ్రీనాథ్, అశోక్, గోపాల్, చంద్రమౌళి, కో ఆప్షన్ సభ్యుడు వెంకటరెడ్డి ఉన్నారు.

# డిగ్రీలో సత్తా చాటిన హబ్సిగూడ ఓబిఎస్ కాలేజ్ విద్యార్థులు వీరే

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి




ఇటీవలే నిర్వహించిన డిగ్రీ పరీక్షల ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. అందులో ఉప్పల్ పరిధిలోని హబ్సిగూడ ఓబిఎస్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు వారి మార్కులతో అందరితోనూ శభాష్ అనిపించుకున్నారు. బీకాం విద్యార్థి ఆయుష్ మిశ్రా కంప్యూటర్ అప్లికేషన్స్ లో 9.28 జీపీఏ, బిబిఏ విద్యార్థులు ఉమాదేవి 9.24 జీపీఏ, తేజావత్ శ్రీకాంత్ 9.16 జిపిఏ ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం పథకాలతో సత్కరించారు. ప్రిన్సిపాల్ కృష్ణ కవిత మాట్లాడుతూ కళాశాలకు పేరు తెచ్చిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లెక్చరర్లు జోసెఫ్ జాన్, విశ్వనాథ్ శర్మ, రామకృష్ణారెడ్డి, శివకుమార్, తేజస్వి, శామ్యూల్, కళాశాల సిబ్బంది కృష్ణమూర్తి, శ్రీధర్ రెడ్డి, సౌజన్య, శ్రీమణి ఉన్నారు.

# సాగునీటి దుర్వినియోగానికి పాల్పడుతున్న చేపల కాంట్రాక్టర్



## నిర్లక్ష్యం వహిస్తున్న సంబంధిత అధికారులు..



టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

నాగారం మండల పరిధిలోని వర్ధమాను కోట శివారులో ఉన్న పెద్దిన్చెరువులోని సాగునీటిని చేపల కాంట్రాక్టర్ దుర్వినియోగం చేస్తున్నాడని రైతులు ఆరోపిస్తున్నారు. రాత్రి సమయంలో తన అనుచరులతో తూము నుండి నీటిని విడుదల చేసి తమకు ఏమీ తెలియనట్లు వ్యవహరిస్తున్నాడని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాగునీరు వృధా అవుతుండడంతో చేతికి అందించిన పంటలు ఏమైపోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే చెరువులో నీటిమట్టం తగ్గడంతో రైతులు దిక్కు తోచని పరిస్థితుల్లో పడ్డారు. నీటి దుర్వినియోగంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికిని నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ నీటిని విడుదల చేస్తుంటే మీరు చూశారా అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరించారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇక నైనా పై అధికారులు స్పందించి సాగునీటి దుర్వినియోగానికి పాల్పడుతున్న చేపల కాంట్రాక్టర్ పై సంబంధిత మండల అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# బ్రహ్మోత్సవాల్లో ఆలయానికి లక్షా 95వేల ఆదాయం..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం జానకంపేట్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో కొనసాగిన బ్రహ్మోత్సవాల సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వేలాదిగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు ఈమేరకు వారంరోజుల పాటు కొనసాగిన బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయానికి లక్షా 95వేల384 రూపాయల ఆదాయం చేకూరిందని దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ కమల,ఈవో వేణు వెల్లడించారు. ఆదివారం రాత్రి ఎస్సైవిక్రమ్ గ్రామస్తులు,ఆలయ సిబ్బంది సమక్షంలో హుండీ లెక్కింపు చేపట్టగా హుండీలో భక్తులు వేసిన విరాళాలు 77వేల 438 రూపాయలు వచ్చాయని, తైబజార్ దుకాణాల ద్వారా 8872 రూపాయలు, కొబ్బరికాయలు నవధాన్యాల దుకాణం వేలం ద్వారా 43 వేలు,లడ్డూ పులిహోర ప్రసాదం వేలం ద్వారా 39వేల రూపాయలు, సైకిల్ స్టాండ్ వేలం ద్వారా 6800 రూపాయల ఆదాయం ఆలయానికి వచ్చిందని వారు తెలిపారు.

# పేద విద్యార్థికి విన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ చేయూత

## క్లబ్ తరపున సహకారంగా సైకిల్ అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో ఓ పేద విద్యార్థికి చేయూతను అందించారు. ఓ నిరుపేద కుటుంబానికి చెందిన వీరు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. అయితే నిజామాబాద్ నగరంలోని పాంగ్రా లోగల జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న శృతి వికలాంగురాలు. ఈమె తల్లిదండ్రులు ఓ అపార్ట్మెంట్లో వాచ్మెన్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ముగ్గురు ఆడపిల్లలు కాగా వారిని చదివించేందుకు సైతం స్తోమత లేని పరిస్థితిలో ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ స్రవంతి చిద్రవార్, నందిని గిల్డా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆమెకు సహకారం అందించేందుకు అంగీకరించారు. ఈ సందర్భంగా నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ పేద వికలాంగ విద్యార్థి శ్రుతికి సైకిల్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ బాధ్యులు ప్రేమలత, అనుపమ సుబేదార్, సౌందర్య, సుజాత పాండు, సులోచన రాణి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో చేరిన 2వ వార్డు కౌన్సిలర్ బిసోల్ల సంధ్యారాణి అశోక్ కుమార్ దంపతులు

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి



ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని చేవెళ్ల నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ అన్నారు. సోమవారం భీమ్ భరత్ ఆధ్వర్యంలో నగరంలోని ఆయన నివాసంలో శంకర్‌పల్లి మున్సిపాలిటీ రెండవ వార్డు కౌన్సిలర్ బిసోల్ల సంధ్యారాణి అశోక్ కుమార్ దంపతులు, వారి అనుచరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి భీమ్ భరత్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. భీమ్ భరత్ మాట్లాడుతూ మరో వారం రోజుల్లో మండల, మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి వలసలు భారీగా ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ లో చేరిన కౌన్సిలర్ దంపతులు వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి ని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జెడ్పి చైర్మన్ మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నిత్యం సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ సెక్రెటరీ ఉదయ్ మోహన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జ్యోతి భీమ్ భరత్, మండల పార్టీ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్రామ్ రెడ్డి, కౌన్సిలర్లు వాణి ప్రకాష్, లావణ్య శ్రీనివాస్ రెడ్డి, రాములు, సంతోష్, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎజాస్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నసీరుద్దీన్, మహబూబ్ హుస్సేన్, నాయకులు అనంత్ రెడ్డి, మోహన్ రెడ్డి, బలవంత్ రెడ్డి, పెంటయ్య, మల్లికార్జున్, ప్రశాంత్ కుమార్, శ్రీనివాస్, పూర్ణ, నటరాజ్, మధు, నిఖిల్ ఉన్నారు.

# శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి భారీ విరాళం

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ మండలం పెంటాఖుర్ద్ గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయల అభివృద్ధికి గోగినేని శ్రీనివాసరావు సోమవారం 30 లక్షల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు శివ సాయి పటేల్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ రావు దంపతులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆలయ ప్రాంగణంలో పలు దేవతా మూర్తుల విగ్రహాలను వేదమంత్రాలతో ప్రాణ ప్రతిష్టాపన పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు చిట్టెపు వీరన్న పటేల్,మద్దినేని శ్రీనివాసరావు,శివ సేవకులు,భక్తులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్ కోర్ట్ ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్



మాక్లూర్ మండల పరిది లోని మానిక్ బండార్ చెక్క వద్ద గల, హంగ్రిల హోటల్ పరిధిలో సోమవారం, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్లె దన్ పల్ సూర్యనారాయణ, ఎం ఎల్ సిబొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లు ముఖ్య అథితిలుగా హాజరై,స్పోర్ట్స్ కోర్ట్ ప్రారంభించారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ, యువత కోసం క్రికెట్, టెన్నిస్ లాంటివి ఏర్పాటు చేయడంగొప్ప విషయం అన్నారు. ఆటలవలన, యువత,ఆరోగ్యాంగ ఉత్సాహంగా, యుంటారని అన్నారు. ఆటలవలన దేహద్రాడున్యం కలిగియుంటారన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు అశోక్ గౌడ్, గిరీష్ , వినోద్ తదితరులు పాల్గొన్నారు

TIMES OF VARTHA (27-02-24)RR_times of varha main (13-2).qxd 2/27/2024 6:05 AM Page 7



# రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా కే.శ్రీనివాస్ రెడ్డి నియమితులు కావడం ఆ పదవికే అలంకరణ

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు.రవీంద్రా చారి**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ వారి సంక్షేమం కోసం ఎన్నో అలుపెరుగని పోరాటాలు కొన సాగించిన సీనియర్ సంపాదకులు,జాతీయ జర్నలిస్టు ఉద్యమ నాయకులు కలిమికోలన్. శ్రీనివాసరెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ గా నియమితులు కావడం ఆ పదవికే అలంకరణ తీసుకువచ్చారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు. రవీంద్ర చారి,సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు అన్నారు.సోమవారం నాగోల్ బండ్లగూడ లోని నవ చేతన విజ్ఞాన సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ గా నూతనంగా నియమితులైన కే. శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవులతో కొందరికి పేరు ప్రఖ్యాతులు వస్తాయని, కానీ ఆ పదవులకే శ్రీనివాసరెడ్డి లాంటి ఉద్యమ నాయకుల వల్ల ఆ పదవికే అలంకరణ వస్తుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం కే. శ్రీనివాసరెడ్డి ఎన్నో పోరాటాలు చేశారని, ఆయన చేసిన పోరాటాలు జర్నలిస్టుల సమస్యలపై ఆయనకు ఉన్న అవగాహనను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం ఆయనకు అత్యంత కీలకమైన బాధ్యతలను ఆయనకు అప్పగించిందన్నారు. దశాబ్దాల కాలంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నూతన ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి పరిష్కారం చూపుతారనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి రాష్ట్ర నాయకులు పల్లె నరసింహ, సిపిఐ రంగారెడ్డి జిల్లా నాయకులు సామిడి శేఖర్ రెడ్డి, సిపిఐ పార్టీ పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్‌ను శాలువాతో సత్కరించిన టైమ్స్ ఆఫ్ వార్త ఎల్‌బినగర్ ప్రతినిధి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



నూతనంగా తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రముఖ సంపాదకులు జాతీయ జర్నలిస్టు నాయకులు కలిమి కోలన్. శ్రీని వాసరెడ్డిని సోమవారం టైమ్స్ ఆఫ్ వార్త ఎల్.బి.నగర్ ప్రతినిధి దార్ల.శ్రీనివాస్ మర్యాద పూర్వ కంగా కలుసుకొని శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.జర్నలిస్టుల సమస్యల పై పూర్తి అవగాహన కలిగిన కే. శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు.

## వీధి కుక్కల దాడిలో 20 గొర్రెలు హతం

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



దంతాలపల్లి మండలం బొడ్లాడ గ్రామంలోని గౌరు వీరయ్య యాదవ్ అనే వ్యక్తి కి సంబంధించిన గొర్రెలను ఆదివారం రాత్రి ఊరి లోని వీధి కుక్కలు అతని ఇంటి దగ్గర ఉన్న గొర్రెల పై దాడి చేసి ఇరవై గొర్రెలను చంపాయని అన్నారు.తనకు ఉండబడిన జీవనాధారం కోల్పోవడంతో దిగ్భ్రాంతికి గురయ్యానని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకుని వీధి కుక్కల బారిన పడకుండా తగిన చర్యలు చేపట్టి గొర్రెలను నష్టపోయిన వ్యక్తికి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించాలని కుటుంబ సభ్యులు,గ్రామస్థులు కోరుచున్నారు.

## భువనగిరి ఎస్‌బి రైటర్ దే రాజ్యం అన్న శీర్షికపై ప్రతిస్పందన

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

జిల్లా భువనగిరి ఎస్ బి రైటర్ దే రాజ్యం.. రాచకొండ సిపి కార్యాలయం అండదండలు అన్న శీర్షికన సోమవారం టైమ్స్ అఫ్ వార్త తెలుగు దినపత్రికలో ప్రచురితమైన వార్తపై ప్రతి స్పందనను సేకరించింది. ఈ వార్తపై పలువురు స్పందిస్తూ గతంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో వివిధ పిఎస్ లలో పనిచేసి ప్రస్తుతం యాదాద్రి డిసిపి ఎస్ బి కార్యాలయంలో పనిచేస్తున్న రైటర్ల పై గతంలో వివిధ పీఎస్ లలో పని చేస్తూ క్రమశిక్షణ గురైన వారు చేస్తున్న ఆరోపణలే అని అభిప్రాయపడ్డారు. గతం లో రైటర్ల పై వచ్చిన ఆరోపణలను అప్పట్లో సంప్రదించిన అధికారులు సమగ్ర విచారణ జరిపి ఉన్నత అధికారులకు నివేదికలను అందించడంతో ఆ రైటరు ఎస్ బి శాఖలో ఎటువంటి శాఖపరమైన చర్యలకు అతీతంగా కొనసాగుతున్నాడని వారు అభిప్రాయపడ్డారు. గత నాలుగు సంవత్సరాల క్రితం ముగిసిన అంశాలను తెరపైకి తెచ్చి రాచకొండ యాదాద్రి భువనగిరి ఎస్ బి సామర్థ్యాన్ని మరల్చి వారు వారి పబ్బం కట్టుకున్నందుకు చూస్తున్నారని పలువురు అభిప్రాయపడ్డారు. పోలీస్ శాఖలో స్పెషల్ బ్రాంచ్ విభాగాలు అత్యంత ప్రతిష్టాత్మకమైన, సమర్ధవంతంగా విధులు నిర్వహించే శాఖలని మెజార్టీ ప్రజలు అభిప్రాయపడ్డారు. నిబద్ధతతో పనిచేస్తున్న వారి సామర్థ్యాన్ని వీక్ చేసేందుకే క్రమశిక్షణ చర్యలకు పాల్పడ్డ వారు చేసేపనే నని పలువురు తెలిపారు. గతంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో చోటు చేసుకున్న ఎన్నో చారిత్రాత్మక సంఘటనలను వెలుగు లోకి తెచిన స్పెషల్ బ్రాంచ్ అని పలువురు అభిప్రాయ పడ్డారు.

# నేటి నుంచే మరోరెండు పథకాలు ప్రారంభం

- మొత్తం బిల్లు వినియోగదారుడు కట్టాలి
- బ్యాంకు ఖాతాలో జమ చేయనున్న సర్కారు
- 200 లోపు యూనిట్లన్నింటికీ జీరో బిల్

హైదరాబాద్,ఫిబ్రవరి26 : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నేటి నుంచి మరో రెండు గ్యారెంటీలను ప్రారంభిం చనుంది. ఏఐసీసీ అగ్రనేత ప్రియాంక గాంధీ ఈ రెండు పథకాలను ప్రారంభించనున్నారు. ఢిల్లీ నుంచి వర్చు వల్‌గా ఆమె పతకాలను ప్రారంభిస్తారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల్లో ఒకటైన గృహజ్యోతి పథకాన్ని ప్రారం భించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. చేవెళ్లలో సబ్సిడీ సిలిండర్‌తోపాటు గృహావసరాలకు 200 యూనిట్లలోపు విద్యుత్‌ను ఉచితంగా అందించే గృహలక్ష్మి పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి త్వరలో ప్రారంభించనున్నారు. వీటికి సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక కొనసాగుతున్నది. ఈ పథకాల విధి విధానాలపై ప్రజల్లో గందరగోళం ఉంది. ఎవరికి వర్తింప జేస్తారు..? రూ. 500 కే సిలిండర్ ఎలా ఇస్తారు..? అమలు ఎలా అన్న సందేహాలు వెంటాడుతున్నాయి. 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ ఎలా అమలు చేస్తారనేది చర్చనీయాంశంగా మారింది. ఆధార్ కార్డు, సర్వీస్ నంబర్, రేషన్ కార్డు వివరాల ఆధారంగా వర్తింపజేస్తారనే చర్చ కూడా జోరుగా సాగుతోంది. దీనిపై సర్కారు క్లారిటీ ఇవ్వనుందని తెలుస్తోంది. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రభుత్వం రేపటి నుంచి అమలు చేయనున్న మరో పథకం 200 యూనిట్లలో లోపు విద్యుత్ వినియోగించే ఇండ్లకు ఫ్రీ. సాధారణంగా ఇండ్లకు వచ్చే బిల్లింగ్ ఆపరేటర్లు బిల్ చేసి 200 యూనిట్లలోపు నమోదైతే ఆటోమేటిక్ గా జీరో బిల్ వచ్చేలా బిల్ జనరేటెడ్ మెషిన్లను సెట్ చేస్తున్నారని తెలుస్తోంది. ఈ పథకం రేపు లాంచ్ అయితే మార్చి నెలలో 200 యూనిట్లలోపు కరెంటు వాడిన వినియోగదారులకు జీరో బిల్లు వస్తుంది. గ్యాస్ వినియోగదారుల్లో నెలకొన్న గందరగోళంపై ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. అర్హులైన లబ్ధిదారుకు రూ 500 కే సిలిండర్ అందేలా చర్యలు తీసుకుంటోంది. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం చెల్లిస్తున్న రాయితీని కూడా పరిగణనలోకి తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఉదాహరణకు.. హైదరాబాద్‌లో సిలిండర్ ధర రూ.955 ఉంటే.. లబ్ధిదారుడు చెల్లించాల్సిన రూ.500, కేంద్ర రాయితీ రూ.40 పోను మిగతా రూ.415ని రాష్ట్ర ప్రభుత్వ రాయితీగా లబ్ధిదారుడి బ్యాంకు ఖాతాలో జమ చేస్తారని సమాచారం. గ్యాస్ సిలిండర్ ధర నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో ఒక్కోచోట ఒక్కో రకంగా ఉంది. హైదరాబాద్‌లో రూ.955 ఉంటే.. మిగత పట్టణాల్లో రూ.970, 974గా ఉంది. ఇందుకు కారణం రవాణా చార్జీల్లో వ్యత్యాసమే. రాష్ట్రంలో 11.58 లక్షల ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. వీరికి కేంద్రం నుంచి సిలిండర్‌కు రూ.340 రాయితీ లభిస్తోంది. ఉదాహరణకు ఉజ్వల సిలిండర్ ధర రూ.970 ఉ ఒదనుకుంటే లబ్ధిదారుడు చెల్లించాల్సిన రూ.500, కేంద్ర రాయితీ రూ.340 పోను రూ.130ని రాష్ట్ర ప్రభుత్వ రాయితీగా జమ చేస్తుంది. మార్కెటింగ్ కంపెనీలకు మహాలక్ష్మి పథకం కింద అర్హులైన లబ్ధిదారుల జాబితాను జిల్లాల అధికారులు గ్యాస్ కంపెనీలకు అందజేశారు. ఇందుకోసం ఈ మేరకు రూ.80 కోట్ల విడుదలకు అనుమతిస్తూ పౌరసరఫరాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. లబ్ధిదారులకు ఇచ్చే సిలిండర్ల సంఖ్యను బట్టి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రాయితీ మొత్తం ఎప్పటికప్పుడు ఆయిల్ కంపెనీలకు జమవుతుంది. ఆ డబ్బులు సిలిండర్ డెలివరీ అయిన తర్వాత కేంద్ర ప్రభుత్వం సబ్సిడీతోపాటు లబ్ధిదారుడి ఖాతాలో జమవుతాయి. అయితే హైదరాబాద్ మహానగరంలో గృహలక్ష్మి పథకం మొదటగా 11 లక్షల మంది వినియోగదారులకే వర్తించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. వీరి వివరాలన్నీ ఇప్పటికే సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్‌కు చేరినట్లు సమాచారం. దీంతో మార్చి నెలలో ఈ 11 లక్షల మందికి మాత్రమే సున్నా బిల్లులు జారీ కానున్నాయి. ఈ నేపథ్యంలో అసలు ఎంతమందికి పథకం వర్తిస్తుందనే విషయం ఆసక్తికరంగా మారింది. ప్రజాపాలనలో గృహజ్యోతికి దరఖాస్తు చేసుకున్న వినియోగదారుల ధృవీకరణ ప్రక్రియ, వివరాల సేకరణను విద్యుత్తు సిబ్బంది బిల్లుల జారీ సమయంలో చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ప్రక్రియ ఇంకా కొనసాగుతున్నది.



టీఎస్ఎస్పీడీసీఎల్ పరిధిలో ఇప్పటివరకు 30 లక్షల వినియోగదారుల వివరాలను పరిశీలన పూర్తి చేసిన అధికారులు.. వాటిని సీజీజీకి సమర్పించారు. ఇందులో నగరానికి చెందిన వినియోగదారులు 11 లక్షల మంది మాత్రమే ఉన్నారు. ఆహారభద్రత కార్డు తప్పనిసరి చేయడంతో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో 55 శాతం మందికి మాత్రమే గృహజ్యోతి వర్తించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. గత డిసెంబర్ ఆఖరులో ప్రారంభించిన ప్రజాపాలనలో జీహెచ్ఎంసీ, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో 19.85 లక్షల దరఖాస్తులు వచ్చాయి. వాటిలో గృహజ్యోతి మ్యాపింగ్ ప్రక్రియ 11 లక్షల వరకే జరిగినట్లు తెలుస్తున్నది. అయితే మరో 8.85 లక్షల దరఖాస్తుదారులు ఏమయ్యాయనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు మాత్రం 99 శాతం పూర్తయినట్లు చెబుతున్నారు. కాగా, 16 లక్షల మంది వరకు అర్హులు ఉంటారని అంచనా వేసినప్పటికీ.. ఆహారభద్రత కార్డు ఉన్న వాటి వివరాలనే సీజీజీకి సమర్పించడంతో లబ్ధిదారులు తగ్గినట్లు అధికారులు వెల్లడించారు.

# మహిళలు, యువత ప్రధాని మోదీ వెంటే

- దేశప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు
- బిజెపి నేత ఈటెల రాజేందర్

గజ్వేల్,ఫిబ్రవరి26 : మహిళలు, యువత ప్రధాని మోదీ వెంట ఉన్నారని, ఆయనను మరోసారి గెలిపించుకునేందుకు సిద్ధం కావాలని బిజెపి నేత ఈటెల రాజేందర్ అన్నారు. పదేళ్ల కిందట హైదరాబాద్ పోవాలంటే బాంబులు పేలి చనిపోతారనే భయం ఉండేదని, మోదీ వచ్చాక బాంబుల మోతలు ఆగిపోయాయని సంచలన వ్యాఖ్యలు చేశారు.విజయ సంకల్ప యాత్రలో భాగంగా ఆయన గజ్వేల్ నియోజకవర్గంలో ర్యాలీ నిర్వహించారు. విజయ సంకల్పయాత్రలో భాగంగా రాజరాజేశ్వర క్లస్టర్ - మెదక్ లో రోడ్ షో లో ఈటల పాల్గొని ప్రసంగించించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..కాంగ్రెస్ పాలన ఎటు చూసినా కుంభకోణాలే కనిపించేవని, కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక పారదర్శక పాలన అందిస్తున్నామని చెప్పారు. 10 లక్షల మంది మహిళలకు వడ్డీలేని రుణాలు, ప్రధాన మంత్రి ఉజ్వల్ యోజన పథకంతో పేదలకు వంట గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నారు. బీజేపీ మూడోసారి హ్యాట్రిక్ సాధించి, మోదీ మూడోసారి ప్రధాని అవుతారని ఈటల ఆకాంక్షించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి కేసీఆర్ పై ప్రజల్లో ఉన్న కోపమే కారణమని.. అందుకే ప్రజలు కాంగ్రెస్ కు ఓట్లు వేశారని బీజేపీ నేత, మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. కానీ లోక్‌సభ ఎన్నికల్లో సీన్ రివర్స్ అవుతుందని, ప్రధాని మోదీ మీద నమ్మకంతో బీజేపీకి ప్రజలు ఓట్లు వేస్తారని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ పై ఉన్న కోపంతోనే ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓట్లు వేశారని.. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేస్తామని ప్రజలు చెబుతున్నారని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టిస్తా అని కేసీఆర్ మోసం చేశాడు. గ్రామపంచాయితీ సిబ్బందికి కూడా మోదీ డబ్బులు పంపించకపోతే జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. చెట్లు, లైట్లు, మోరీలు, రోడ్లు అన్నీ కేంద్ర నిధులతోనే వేస్తున్నారు. సఫాయి కార్మికుల కాళ్లుకడిగి గౌరవం పెంచితే, కేసీఆర్ 1700 మంది ఉద్యోగాలు తీసివేశారు. కరోనా వ్యాప్తి సమయంలో దేశానికి ధైర్యాన్ని అందించిన వ్యక్తి ప్రధాని మోదీ. ప్రపంచానికి వాక్సిన్ అందించారు. కరోనా సమయం నుండి 5 కేజీల బియ్యం ఉచితంగా అందిస్తున్నారు. పేదవాడు అధికారంలో ఉంటే ఏం చేస్తాడో చేసి చూపించారు నరేంద్ర మోదీ. 500 సంవత్సరాల కిందట అయోధ్యలో కూలగొట్టిన రామమందిరం తిరిగి నిర్మించారు. కాంగ్రెస్ వాళ్లు వస్తే.. ప్రతి మహిళకి 2500 రూపాయలు ఇస్తా అన్నారు. 4 వేల వృద్ధాప్య పెన్షన్ అన్నారు. 6 వేలు వికలాంగుల పెన్షన్ అన్నారు. రైతులు అప్పుకట్టవద్దు. నేను వస్తే 2 లక్షల మాఫీ అన్నారు. మహిళా సంఘాలకు 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తా అన్నారు. బస్ ఫ్రీ పెట్టారు కానీ బస్సులు లేవు. మోసం, అన్యాయం లేకుండా పాలన సాగాలంటే మోదీ మళ్ళీ ప్రధాని కావాలి, అందుకే ఈ విజయసంకల్ప యాత్ర చేస్తున్నామని' మాజీ మంత్రి ఈటల వివరించారు. మల్లన్నసాగర్ లో 9 గ్రామాలు మునిగిపోయాయి.. ఆ రైతులు అడ్డా మీద కూలీగా మారిపోయారని చెప్పారు. ఇళ్లు పోయిన వారికి 250 గజాల జాగా ఇస్తా అన్నారు.. ఎన్నికల సమయంలో రాత్రికి రాత్రి కలెక్టర్ ని తెచ్చి దొంగ పట్టాలు ఇచ్చారు. అవి పనికి రాకుండా పోయాయని మండిపడ్డారు. ప్రాజెక్ట్ కి బీజేపీ వ్యతిరేకం కాదు కానీ వెలకట్టలేని బంధం వదిలిపెట్టి వచ్చిన కుటుంబానికి మీరు ఇచ్చే భరోసా ఏమిటి ? వారిని దిక్కులేకుండా చేసింది కేసీఆర్ కాదా ? అని ఈటల ప్రశ్నించారు.

# రాడిసన్ బ్లూ హోటల్ డ్రగ్స్ కేసులో పురోగతి

(మొదటిపేజీ తరువాయి)

కొంత ఇబ్బంది పెట్టారు. వివేకానందను అదుపులోకి తీసుకొని డ్రగ్స్ టెస్ట్ చేశాం. వివేకా నందతో పాటు నిర్భయ్ , కేదార్‌లకు పాజిటివ్ వచ్చింది. వివేక్‌కు యూరిన్ టెస్ట్ చేయించాము, కొకైన్ తీసుకున్నట్లు రిపోర్ట్ వచ్చింది. మొత్తం ఈపార్టీలో 10 మంది ఉన్నట్లు గుర్తించాం. రాడిసన్ హోటల్‌లో గతంలో పార్టీలు జరిగాయి. సయ్యద్ అబ్బాస్ అనే వ్యక్తి డ్రగ్స్ సప్లై చేస్తు న్నట్లు గుర్తించాం. వివేకా నంద, నిర్భయ్ , కేదార్ పై కేసులు నమోదు చేశాం. డ్రగ్స్ ద్వారా సంపాదించిన ఆస్తులు ను కూడా మేము అటాచ్ చేస్తున్నాం అని సీపీ వెల్లడించారు.

# పదేళ్లలో వందేళ్ల విధ్వంసం

హైదరాబాద్,ఫిబ్రవరి26 : గత బిఆర్ఎస్ సర్కార్.. తన పదేండ్లలో ఎన్నడూ లేనంతగా వందేళ్ల విధ్వంసం చేసిందని ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ నష్టాన్ని పూడ్చే ప్రయత్నంలో కసరత్తు చేస్తున్నామని అన్నారు. సింగరేణి కార్మికులు ఉద్యమంలో కీలకంగా ఉన్నారని.. వారికి ప్రమాద బీమాను కోటి రూపాయలకు పెంచుతున్నట్లు వెల్లడించారు. బ్యాంకులతో ఎంఓయూ చేసుకున్నామని తెలిపారు. గత పాలకులు సింగరేణిని ప్రవేటు పరం చేసే కుట్ర చేశారని ఆరోపించారు. సోమవారం సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. 'మనం బ్యాంకులకు కట్టాల్సిన అప్పే రూ.70వేల కోట్లు ఉంది. మిగలు రాష్ట్రాన్ని అప్పుల సంక్షోభంలోకి నెట్టారు. ధనదాహానికి బలైన ప్రాజెక్టులను ఏం చేయాలో అర్థం కావడంలేదు. కుంగిన మేడిగడ్డను ఎలా బాగు చేయాలో సలహా ఇవ్వరు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనపై అసెంబ్లీలో ప్రత్యేక సమావేశాలు పెడ్తాం.. చర్చించేందుకు బిఆర్ఎస్ నేతలు సిద్ధమా? అని సవాల్ చేశారు. . గత ప్రభుత్వ తప్పిదాలను ప్రజలకు వివరిస్తున్నాం. ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. బిఆర్ఎస్, బిజెపి కలిసి కాంగ్రెస్ పై దాడి చేస్తున్నాయి. స్వార్థం కోసం బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు కలిసి పనిచేస్తున్నాయి. ఈ రెండు పార్టీలు ఒక్కటేనని వారి విమర్శలను బట్టి అర్థం చేసుకోవచ్చన్నారు. తెలంగాణను అంధ్రావాళ్ల కంటే ఎక్కువ విధ్యంసం చేసిన ఘనత కెసిఆర్ దే. ఇంకా బిఆర్ఎస్ నేతలు అబద్దాలు చెప్పి.. ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనకు.. బిజెపి పాలనకు తేడా ఏముంది?. రాష్ట్ర ప్రభుత్వానికి కిషన్ రెడ్డి సహకరించడంలేదు. హైదరాబాద్ వరదల్లో మునిగితే.. కిషన్ రెడ్డి ఏం తీసుకొచ్చాడు. మూడోసారి మోడీని ఎందుకు ప్రధానిని చేయాలి.. ఢిల్లీ సరిహద్దుల్లో మరోసారి రైతులను కాల్చి చంపడానికా?' అని సీఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. సీఎం రేవంత్ రెడ్డి సింగరేణి కార్మికులకు రూ.1 కోటి ప్రమాద బీమా పథకం ప్రారంభించారు. ఈ పథకం ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, సీతక్క, కొండా సురేఖ పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమంలో సింగరేణి సంస్థ కూడా కీలక పాత్ర పోషించిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి.

# ఖమ్మం నుంచే పోటీ చేస్తా

- గత ఎన్నికల్లో నాకు అన్యాయం చేశారు
- కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్ ప్రకటన

హైదరాబాద్,ఫిబ్రవరి26 : రాష్ట్ర కాంగ్రెస్‌లో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఎంపీ టికెట్ల కోసం చాలా మంది నాయకులు పోటీ పడుతున్నారు. ఆయా ఎంపీ నియోజకవర్గాల్లో ఆశావహులు టికెట్ దక్కించుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మహబూబ్‌నగర్ ఎంపీ స్థానం నుంచి వంశీచంద్ రెడ్డి పోటీ చేస్తారని సీఎం రేవంత్ ఇటీవలే ప్రకటించారు. దీంతో ఏ స్థానానికి ఎవర్ని ప్రకటిస్తారనేది కాంగ్రెస్ పార్టీలో చర్చానీయాంశంగా మారింది. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి హనుమంతరావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఖమ్మం ఎంపీగా పోటీ చేసి తీరుతాను అని వీహెచ్ తేల్చి చెప్పారు. ఖమ్మంలో చాలా సంవత్సరాలుగా పని చేస్తున్నాను. ఖమ్మం ప్రజలకు జరిగిన ప్రతి అన్యాయంపై పోరాడాను. ఖమ్మం నుంచి పోటీ చేయాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు. కాంగ్రెస్ కోసం తన కంటే ఎక్కువ కష్టపడ్డ వాళ్లు ఉన్నారా..? సీఎం రేవంత్ రెడ్డిపై తనకు నమ్మకం ఉంది. కొత్తవాళ్లు టికెట్లు అడిగితే తన లాంటి సీనియర్ల పరిస్థితి ఏంటీ..? గత ఎన్నికల్లో కూడా తనకు అన్యాయం జరిగిందని వీహెచ్ ఆవేదన వ్యక్తం చేశారు. నేను ఎంతో మంది నాయకులను తయారు చేశాను. చిన్న వయసులో ఉన్నానని నాకు సీఎం పదవి ఇవ్వకుండా పక్కన పెట్టారు. రేవంత్‌కు నేను సపోర్ట్ చేశాను. ఇకపై కూడా చేస్తాను' అని ఆయన అన్నారు.



మోదీకి సముద్రం లోపలికి వెళ్లి పూజలు చేయడానికి టైం ఉంది కానీ మణిపూర్ వెళ్ళడానికి టైం లేదని విమర్శించారు. ఏం ఉద్ధరించారని సంకల్ప యాత్ర చేస్తున్నారని ప్రశ్నించారు. రాముడ్ని తామే పుట్టించామని సెంటిమెంట్ రెచ్చగొడుతున్నారన్నారు. దేవుడి పేరుపై ఓట్లు సంపాదించాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బీజేపీ నేతలు భాష మార్చుకోవాలని హితవుపలికారు. ఇప్పటికైనా ప్రధాని మణిపూర్ వెళ్ళాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీని గుడికి రానివ్వడం లేదు. గుడులు మీ అయ్య జాగీర్లా? అంటూ వీహెచ్ విరుచుకుపడ్డారు. అయితే ఖమ్మం ఎంపీ టికెట్ కోసం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నందిని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే తాను ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తానని సహచరులతో చెప్పినట్లు వార్తలు కూడా వచ్చాయి. ఆమెకు టికెట్ ఖరారు కావడంతోనే రేణుకా చౌదరిని రాజ్యసభకు నామినేట్ చేసినట్లు కూడా వార్తలు వచ్చాయి. ఈ పరిణామాల నేపథ్యంలో వీహెచ్‌కు ఖమ్మం ఎంపీ టికెట్ వస్తుందో.. రాదో వేచి చూడాల్సిందే.

# మోడీ, అమిత్‌షాల ముద్దుబిడ్డ కెసిఆర్

(మొదటిపేజీ తరువాయి)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల ముద్దుబిడ్డ మాజీ సీఎం కేసీఆర్ అని ఆరోపించారు. కాంగ్రెస్, ఇండియా కూటమికి మద్దతిచ్చే పార్టీల నేతలే టార్గెట్‌గా మోదీ ప్రభుత్వం దాడులకు పాల్పడుతోందని మండిపడ్డారు. ఉద్ధవ్ ఠాక్రే, హేమంత్ సోరెన్, ఎన్సీపీ, విపక్ష నేతలే టార్గెట్‌గా బీజేపీ దాడులు చేస్తోందని మండిపడ్డారు. బీజేపీతో బీఆర్ఎస్ దోస్తీ కట్టి అసెంబ్లీ ఎన్నికల్లో నష్టపోయిందని అన్నారు. బీఆర్ఎస్‌ను బెదిరించేందుకే ఎమ్మెల్సీ కవిత లిక్కర్ స్కాంను సాకుగా వాడుకుంటున్నారని అన్నారు. లిక్కర్ స్కాంలో మొదట వేటు వేయాల్సింది లెఫ్టినెంట్ గవర్నర్ పైనే అని చెప్పారు. లెఫ్టినెంట్ గవర్నర్‌ను కాపాడింది ఎవరు? ఆయనను ఎందుకు అరెస్ట్ చేయలేదు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్న కారణంగానే కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసేందుకు కుట్ర పన్నుతున్నారని అన్నారు. లీడర్ లేని పార్టీగా బీఆర్ఎస్ తయారైందని చెప్పారు. కేసీఆర్‌కు అనుకూలంగా ఉండే కిషన్ రెడ్డిని తెలంగాణ అధ్యక్షుడిగా నియమించారని చెప్పారు. బిజీగా ఉన్నానని చెబితే కవితకు ఢిల్లీ లిక్కర్ స్కాం నుంచి మినహాయింపు ఇచ్చినట్లు, హేమంత్ సోరెన్, సోనియా గాంధీ లాంటి మిగతా నాయకులకు ఎందుకు ఇవ్వరు? అని నిలదీశారు. కాళేశ్వరం అవినీతిపై బీజేపీ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కేసీఆర్ చేసిన అవినీతిని కాపాడింది బీజేపీనేనని చెప్పారు. అవినీతి పరులను ఎవరిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. కాళేశ్వరం అనుమతులు ఇచ్చిన వారిని కూడా వదలమని మందలించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
27-02-2024
8

## నేటి ప్రియాంక పర్యటన రద్దు

### రెండు పతకాలు సిఎం చేతులమాదుగా ప్రారంభం

హైదరాబాద్,ఫిబ్రవరి26 : తెలంగాణలో ప్రియాంక గాంధీ పర్యటన రద్దయింది. రాష్ట్రానికి మంగళవారం కాంగ్రె స్ పార్టీ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ రావాల్సి ఉంది. షెడ్యూల్ ప్రకారం చేవెళ్లలో బహిరంగ సభ నిర్వహి ంచేందుకు షెడ్యూల్ ఖరారు చేశారు. మొదట ప్రియాంక గాంధీ చేతుల మీదుగా.... చేవెళ్ల గడ్డ నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు పథకాలను ప్రారంభిస్తారని తెలిపారు. రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను ప్రారంభించాలని రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. అయితే ఆమె టూర్ అకస్మాత్తుగా అనివార్య కారణాలతో రద్దయింది. దీంతో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల హామీల్లో ఇచ్చిన రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ రెండు గ్యారంటీలను అమలుచేయనున్నారు.

## బట్టలు ఆరేస్తుండగా విద్యుత్ షాక్

### దంపతుల దుర్మరణం

వికారాబాద్,ఫిబ్రవరి26 : బట్టలు ఆరేస్తుండగా విద్యుత్‌షాక్‌తో దంపతులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన వికారాబాద్ జిల్లా బొంరాస్‌పేట మండలంలోని బురాన్‌పూర్ గ్రామంలో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బురాన్‌పూర్‌కు చెందిన దంపతులు బోయిన లక్ష్మణ్(48), లక్ష్మి(42) వారి ఇంటి ముందున్న రేకుల షెడ్డు వద్ద బట్టలు ఆరేసేందుకు తీగలు ఏర్పాటు చేసుకున్నారు. సోమవారం ఉదయం బట్టలు ఆరేసే క్రమంలో వారు కట్టిన తీగకు విద్యుత్ ప్రసరించింది. దీంతో విద్యుత్ షాక్‌కు గురై దంపతులిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆ కాలనీకి విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్‌లో సాంకేతిక లోపం కారణంగానే ఈ ఘటన జరిగినట్లు కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఆ దంపతులకు ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుల నివాసంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఇంటికి చేరిన రుత్విక్ రాజ్ మృతదేహం

### కన్నీరుమున్నీరైన కుటుంబ సభ్యులు

హైదరాబాద్,ఫిబ్రవరి26 : సికింద్రాబాద్ తిరుమలగిరికి చెందిన రుత్విక్ రాజన్ అనే యువకుడు బ్రెయిన్ స్ట్రోక్‌తో అమెరికాలో మృతి చెందిన ఘటన అతడి కుటుంబంలో విషాదం నింపింది. రిటైర్డ్ ఆర్‌డిఓ తులసీరాజన్ పెద్ద కుమారుడు బండ రుత్విక్ రాజన్ (30) రెండేళ్ల క్రితం ఉన్నత చదువుల కోసం అమెరికాకు వెళ్లాడు. అక్కడ యూనివర్శిటీ ఆఫ్ టెక్సాస్‌లో చేరి ఇటీవలే ఎంఎస్ పూర్తి చేశాడు. ఉద్యోగం కోసం వెతుకుతున్న రుత్విక్ రాజ్ తన స్నేహితులతో కలిసి ఉంటున్నాడు.గత వారం రుత్విక్ తన స్నేహితులతో కలిసి భోజనం చేస్తుండగా ఒక్కసారిగా కిందపడిపోయాడు. వెంటనే చికిత్స కోసం ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. రుత్విక్‌రాజ్‌కు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినట్లు తేలింది. ఆదివారం రాత్రి రుత్విక్ మృతదేహంశంషాబాద్‌విమానాశ్రయానికి చేరుకుంది. అక్కడి నుంచి కుటుంబ సభ్యులు సికింద్రాబాద్‌కు తరలించారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, రుత్విక్ స్నేహితులు శోకసంద్రంలో మునిగారు. అందరితో స్నేహంగా మెలిగేవాడని, మంచి ఉద్యోగం చేసి కుటుం బానికి పెద్దదిక్కు అవుతాడని భావించామని కుటుంబ సభ్యులు వాపోయారు. అందరితో కాసేపు ఫోన్ లో మాట్లాడినరుత్విక్? కొద్దిసేపటికే చనిపోయాడని వార్త రావడం కలిచివేసిందని కంటతడిపెట్టారు.

## ఆదాయ మార్గాలపై సిఎం రేవంత్ కసరత్తు

(మొదటిపేజీ తరువాయి)

డిస్టలరీ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. మద్యం సరఫరా వాహనాలకు జీపీఎస్ అమర్చి వాటిని ట్రాకింగ్ చేయాలని, బాటిల్ ట్రాకింగ్ సిస్టం ఉండాలని, మద్యం సరఫరా వాహనాలు వే బిల్లులు కచ్చితంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌తో పాటు గతంలో నమోదు చేసిన పలు కేసుల పురోగతిపై నివేదిక సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ల శాఖపై సమీక్ష సందర్భంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయాలు అ÷–దదె భవనాల్లో కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. అదే సమయంలో తమ శాఖలోనూ అదే పరిస్థితి నెలకొందని వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ డాక్టర్ టి.కె.శ్రీదేవి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ముఖ్యమంత్రి ఆదాయాన్ని తెచ్చే శాఖలకు సొంత భవనాలు లేకపోవడం సరికాదని, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా నూతన భవనాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్‌తో పాటు జిల్లా కేంద్రాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలను వినియోగించుకోవాలని సూచించారు. ఇసుక విక్రయాలపై సమగ్ర విధానం, వే బిల్లులతో పాటు ఇసుక సరఫరా వాహనాలకు ట్రాకింగ్, టీఎస్ ఎండీసీతో పాటు గనుల శాఖలో పలువురు అధికారులు ఒకే పోస్టులో ఏళ్ల తరబడి ఉండటంపై సీఎం రివ్యూ చేసి కీలక ఆదేశాలు జారీ చేశారు.

## దేశం యావత్తూ మోడీని కోరుకుంటోంది

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలకు దొరకని సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి తన తరపున విన్నవిస్తున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా ప్రజలు పార్టీలకు అతీతంగా మోదీకే ఓటు వేస్తామని అంటున్నారన్నారు. దేశం సుభిక్షంగా ఆత్మ గౌరవంతో బ్రతకాలంటే మోదీ కే ఓటు వేయాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారన్నారు. 370 ఆర్టికల్, 500 సంవత్సరాలకు పైబడి కొట్లాడిన అయోధ్య కానీ, త్రిబుల్ తలాక్ రద్దు లాంటి ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నది మోదీ అని చెప్పుకొచ్చారు. ప్రపంచ చిత్ర పటంలో ఎదుగుతున్న దేశంగా ఉన్న భారత దేశాన్ని మోదీ ఎంతో గుర్తింపు తెచ్చారని పేర్కొన్నారు. కరోనా సమయంలో ఇతర దేశాలకు మందులు అందించిన ఘనత మోదీ దే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో మహిళలకు ఉచిత బస్సు సదుపాయం తప్ప యే ఒక్క హామీ ని నెరవేర్చలేదని ఈటెల రాజేందర్ విమర్శించారు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో భారాస అధినేత కేసీఆర్‌పై కోపంతో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేశారని భాజపా నేత ఈటల రాజేందర్ అన్నారు. లోకసభ ఎన్నికల్లో మాత్రం భాజపాకే ఓటేస్తామని ప్రజలు చెబుతున్నారని పేర్కొన్నారు. మహిళల ఆత్మగౌరవం నిలబెట్టిన ఘనత కేంద్ర ప్రభుత్వానిదే. 10 లక్షల మంది మహిళలకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నాం. మహిళలు, యువత అంతా కలిసి మోదీని మరోసారి గెలిపించుకోవాలను కుంటున్నారు. గతంలో కాంగ్రెస్ పాలనలో ఎక్కడ చూసినా కుంభకోణాలే. మోదీ నాయక త్వంలో ఎలాంటి మచ్చ లేకుండా భాజపా ప్రభుత్వం కొనసాగుతోందని ఈటల అన్నారు.

## 28 నుంచి ఇంటర్ పరీక్షలు

(మొదటిపేజీ తరువాయి)

జరిగాయాన్నారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ అనుమతి లేదని స్పష్టం చేశారు. విద్యార్థులు ఇది కేవలం ఒక పరీక్ష మాత్రమే అని గుర్తుంచుకోవాలన్నారు. కష్టపడి చదివారు... విద్యార్థులు మానసిక ఒత్తిడి తీసుకోకుండా ప్రశాంతంగా ఎగ్జామ్ రాయాలని సూచించారు. కలెక్టర్లు, ఎస్పీలతో పరీక్షల నిర్వహణపై రివ్యూ చేయడం జరిగిందన్నారు. సీసీ కెమెరాలు, కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే విద్యార్థులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వంద శాతం సిలబస్ పూర్తి చేశామన్నారు. ఒక్క నిమిషం నిబంధన అమలు కంటే అందరూ 9 గంటలలోపే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని.. 9 తరువాత అనుమతి లేదని తెలిపారు. 475 మంది ఇంటర్ పరీక్షల గురించి టెలి మానస్‌కి కాల్స్ చేశారన్నారు. ఈసారి కూడా ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ టీచర్స్ ఇంటర్ బోర్డు పరీక్షల నిర్వహణకు తీసుకుంటున్నామని శృతి ఓజా వెల్లడించారు.

## పివి ఎక్స్‌ప్రెస్‌వేపై కారు బోల్తా

హైదరాబాద్,ఫిబ్రవరి26 : రాజేంద్రనగర్ పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వే పై రోడ్డు ప్రమాదం జరిగింది. ఆరంఘర్ చౌరస్తా 296 పిల్లర్ దగ్గర అదుపు తప్పి కారు బోల్తా పడింది. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఎయిర్ బెలూన్స్ తెరుచుకోవడంతో ప్రమాదం తప్పింది.

# రైతుబంధు పేరుతో మోసం

- 20మంది రైతులు మరణించినట్లు నకిలీ పత్రాల సృష్టి
- దాదాపు 2కోట్లు కొట్టేసిన వ్యవసాయాధికారి
- ఎల్ఐసి ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు
- ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు సైబరాబాద్ సిపి వెల్లడి





హైదరాబాద్,ఫిబ్రవరి26 : గొర్రెల పంపిణీ స్కామ్ మరువకముందే రాష్ట్రంలో మరో కుంభకోణం వెలుగులోకి వచ్చింది. రైతుబంధు, రైతుబీమా డబ్బులు కాజేసిన కొందుర్గ్ మండల వ్యవసాయ అధికారి గోరేటి శ్రీశైలంను సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి మీడియాతో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. కొందుర్గు మండలంలోని వెంకిర్యాల,తంగళ్ళపల్లి, అగిర్యాల,చిన్న ఎల్కిచేర్ల గ్రామాలకు ఇంచార్జిగా ఉన్న శ్రీశైలం.. బతికున్న20 మంది రైతులను చంపేసి వారి పేరిట నకిలీ పత్రాలు సృష్టించి బీమా తీసుకున్నారని తెలిపారు. రెండు వేల మంది అమాయక రైతుల డేటా ను సేకరించినట్లు గుర్తించామని అవినాష్ మొహంతి తెలిపారు. గత తెలంగాణ ప్రభుత్వం మరణించిన రైతులకు బీమా కింద రూ.5 లక్షలు, రైతుబంధు కింద పెట్టుబడి కోసం ఎకరాకు ఏటా రూ.10 వేల చొప్పున సాయం అందిస్తోంది. అయితే దీన్నే అవకాశంగా మలుచుకున్న కొందర్గు మండల వ్యవసాయ శాఖలోని అధికారులు తమ పరిధిలోని 20 మంది రైతుల వివరాలను సేకరించి వారు మరణించినట్లుగా తప్పుడు నకిలీ పత్రాలు సృష్టించి రైతు బీమాకు దరఖాస్తు చేసుకుని దాదాపుగా కోటీ రూపాయిలు స్వహా చేశారు.రైతు బీమా కింద ఇచ్చే పరిహారాన్ని ఎల్ఐసీ చెల్లిస్తుంది. ఆ క్లెయిమ్‌ల చెల్లింపులకు సంబంధించి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తుంది. ఆ క్రమంలో రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలంలో రూ.కోటికి పైగా బీమా పరిహారం పక్కదారి పట్టినట్లు గుర్తించింది. ఆ విషయంపై ముంబయిలోని ఎల్ఐసీ ప్రధాన కార్యాలయం ఇచ్చిన సమాచారంతో అధికారులు సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసు విచారణ క్రమంలోనే రైతుబంధు నిధులు రూ.కోటి పక్కదారి పట్టినట్లు వెలుగులోకి వచ్చింది. మొత్తం రూ.2 కోట్లు కొట్టేసిన ఈ వ్యవహారంలో అధికారి గోరేటి శ్రీశైలంతో పాటు ఓదెలా వీరస్వామిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలోరాష్ట్రంలో సంచలనం సృష్టించిన రైతు బంధు, రైతు బీమా కుంభకోణం కేసులో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. వ్యవసాయ విస్తరణాధికారి శ్రీశైలం సహా క్యాబ్ డ్రైవర్ ఓదెల వీరాస్వామిని అదుపులోకి తీసుకున్నారు. 20 మంది రైతులు మరణించినట్లుగా తప్పుడు పత్రాలు సృష్టించి బీమా డబ్బులు స్వాహా చేశారని పోలీసులు వెల్లడించారు. ఈ కుంభకోణంపై ఆర్థిక నేరాల విభాగం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తెలిపారు. 20 మంది రైతులకు సంబంధించి నకిలీ పత్రాలతో రైతు బీమా, 130 మంది పేరిట రైతుబంధు నిధుల మళ్లింపు జరిగింది. నిందితుడు తన మిత్రుడితో 7 బ్యాంకు ఖాతాలు తెరిపించాడని సీపీ వివరించారు.

## వెస్టర్న్ ఆస్ట్రేలియా బృందంతో దామోదర చర్చలు

### అక్కడి పారామెడికల్ ఉద్యోగావాకాశాలపై ఆరా



హైదరాబాద్,ఫిబ్రవరి26 : హైదరాబాద్ నగరం మెడికల్ వ్యాల్యూ టూరిజం డెస్టినేషన్‌గా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందినట్లు రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. గవర్నమెంట్ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా హెల్త్ మినిస్టర్ అంబర్ జెడ్ సందర్సన్, గవర్నమెంట్ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్‌కు చెందిన ఉన్నత స్థాయి అధికారుల బృందం హైదరాబాద్‌లో మంత్రితో సమావేశమయ్యారు. గవర్నమెంట్ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియాలో మెడికల్, పారామెడికల్ హెల్త్ కేర్ రంగాలలో ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహతో చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డాక్టర్ కాళోజి నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ద్వారా నాణ్యమైన వైద్య విద్యను అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఏటా 8515 మెడికల్ గ్రాడ్యుయేట్స్, 6880 మంది నర్సింగ్ గ్రాడ్యుయేట్స్‌తో పాటు 22,970 మంది పారా మెడికల్ కోర్సులను విజయవంతంగా పూర్తి చేస్తున్నారని మంత్రి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా నర్సింగ్, పారామెడికల్ కోర్సులు పూర్తి చేసిన వారికి ప్రొఫెషనల్స్‌గా శిక్షణ ఇచ్చి వారు ప్రపంచంలో ఎక్కడైనా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందడానికి చర్యలు తీసుకున్నామని మంత్రి వెల్లడించారు. ఇక్కడ మెడికల్, పారా మెడికల్ కోర్సులు పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవడానికి గవర్నమెంట్ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియాతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ అంబర్ జెడ్ సందర్సన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి క్రిస్టినా జడ్ చోనీగ్తూ, కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆర్ వి కర్ణన్, సీఈవో డా. విష్ణువర్ధన్ రెడ్డి, ఆయుష్ డైరెక్టర్ ప్రశాంతి, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ హైమావతి, ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈవో విశాలాక్షి, డాక్టర్ వాణి డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ (అడ్మిన్), డాక్టర్ శివరామ ప్రసాద్ డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ (అకాడమిక్) నిమ్స్ డైరెక్టర్ బీరప్పలు పాల్గొన్నారు.

## బొగ్గు కుంభకోణం కేసు

### సుప్రీంలో రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాల సవాల్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి26 : బొగ్గు కుంభకోణం కేసులో ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఇచ్చిన ఆదేశాలను పొట్లూరి వరప్రసాద్ సుప్రీం కోర్టులో సవాలు చేశారు. బొగ్గు కుంభకోణం మనీలాండరింగ్ కేసులో పొట్లూరి వరప్రసాద్‌ను ప్రాసిక్యూట్ చేసేందుకు అనుమతి ఇస్తూ... ఈ ఏడాది జనవరి 30న ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు తుది ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో ఆ ఉత్తర్వులను ఆయన నేరుగా సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అయితే పొట్లూరి పిటిషన్‌పై సుప్రీంకోర్టు ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. ప్రత్యేక కోర్టు ఉత్తర్వులను హైకోర్టులో సవాలు చేయకుండా... నేరుగా సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయడంపై జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం అభ్యంతరం తెలిపింది. 2017లో సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకే బొగ్గు కుంభకోణంపై ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేశారని పొట్లూరి తరపు న్యాయ వాదులు పేర్కొన్నారు. 2017లో ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేస్తూ.. ఇచ్చిన ఆదేశాలు ఇప్పుడు ఎలా వర్తిస్తాయని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ పిటిషన్‌లో తదుపరి వాదనలకు ముం దు హైకోర్టుకు వెళ్లకుండా నేరుగా సుప్రీంకోర్టుకు వచ్చే వ్యవహారంపై తాము ఒక నిర్ణయానికి రావాల్సి ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఈ విషయంలో ఈడి అభిప్రాయం తీసుకున్న తరువాతే నిర్ణయం తీసుకుంటామంది. 2017లో ఇచ్చిన ఆదేశాల ప్రకారం ప్రత్యేక కోర్టు ఆదేశాలను నేరుగా సుప్రీంకోర్టులో సవాలు చేయవచ్చో లేదో కౌంటర్ దాఖలు చేయాలని ఈడిని న్యాయస్థానం ఆదేశిస్తూ.. తదుపరి విచారణ రెండు వారాల తర్వాత చేపడతామని జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా ధర్మాసనం పేర్కొంది.

## అగ్నిపథ్ పథకంతో యువతకు అన్యాయం

### రాష్ట్రపతి ముర్ముకు ఖర్గే లేఖ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి26 : సైనిక దళాల్లో నియామకాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్నిపథ్‌పై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. ఈ పథకంతో దేశ యువతకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సోమవారం లేఖ రాశారు. సాయుధ దళాల్లో శాశ్వత ఉపాధి కోరుకునే యువతకు అగ్నిపథ్‌తో అన్యాయం జరుగుతోందని ఖర్గే పేర్కొన్నారు. వారికి న్యాయం చేసేందుకు చర్యలు చేపట్టాలని లేఖలో కోరారు. సాయుధ బలగాల్లో శాశ్వత నియామకాలను నిలిపివేయడంతో దాదాపు 2 లక్షల మంది యువత భవిష్యత్తులో అనిశ్చితి నెలకొందన్నారు. ఇది అనేక ఆత్మహత్యలకు దారి తీసిందని ఖర్గే ఆరోపించారు. యువత సమస్యలు ఎదుర్కొంటుంటే చూస్తూ ఊరుకోలేమన్నారు. వారికి న్యాయం చేయాలని రాష్ట్రపతి ముర్మును కోరారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై ప్రభుత్వం కీలక నిర్ణయం



- క్రమబద్ధీకరణకు అనుమతించిన సిఎం రేవంత్
- మార్చి 31లోగా దరఖాస్తుల క్లియర్
- దేవాదాయ, వక్ఫ్, ప్రభుత్వ భూములు, కోర్టుల్లో ఉన్నవాటికి నో

హైదరాబాద్,ఫిబ్రవరి26 : ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లే అవుట్ల క్రమబద్ధీకరణకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. గతంలో లేవుట్ల క్రమబద్ధీకరణకు అప్పటి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ సమయంలో భారీగా దరఖాస్తులు వెల్లువెత్తాయి. వాటిని పరిశీలించిన ప్రభుత్వం..31 వరకు వీలు కల్పించింది. దేవాదాయ, వక్ఫ్, ప్రభుత్వ భూములు, కోర్టు ఆదేశాలు ఉన్న భూములను తప్ప ఇతర అవుట్స్ క్రమబద్ధీకరించాలనిప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా 20లక్షల మంది దరఖాస్తుదా రుల కు లాభం చేకూరనున్నది. 2020లో స్వీకరించిన ఎల్ఆర్ ఎస్ దరఖాస్తులను మార్చి 31లోపు క్రమబద్ధీకరణకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. లేఔట్లు క్రమబద్ధీకరణ చేసుకునేందుకు వీలు కల్పించింది. దాంతో 20 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది. దేవాయల, వక్ఫ్ భూములు, ప్రభుత్వ భూములు, కోర్టు ఆదే శాలు ఉన్న భూములు తప్పా, ఇతర భూముల రెగ్యులరైజేషన్‌కు అడ్డంకులు తొలగినట్లయింది. లేఔట్ల భూ ములను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ విధానాన్ని తీసుకొచ్చింది. తంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఎల్ఆర్ఎస్ వల్ల స్థానిక సంస్థలకు ఆదాయం సమకూరిం ది. అనుమతి లేకుండా చేసిన లే అవుట్లలో కొనుగోలు చేసిన వారికి క్రమబద్ధీకరించు కునేందుకు సర్కార్ మరో సారి అవకాశం కల్పిం చింది. అనధికార లే ఔట్లలో ప్లాట్లు కొను గోలు చేసిన వారు ఇళ్లు నిర్మాణానికి అనుమతులురాక, అటు అమ్ము కునేందుకు వీలు లేకుండా ఉండేది. ఈ క్రమంలో ఆ లేఔట్లలో ఉన్న ఎలాట్లను క్రమబద్ధీకరించడానికి గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ స్కీం తీసుకొచ్చింది. అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ స్కీం ప్రకటించడంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షల ధరఖాస్తులు వచ్చాయి. ఈ విషయంపై కొందరు కోర్టులను ఆశ్రయించడంతో కొంతకాలం నుంచి ఈ పక్రియకు బ్రేక్ పడింది. తాజాగా తెలంగాణ ప్రభుత్వం లే ఔట్ల కోసం ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్న వారికి మార్చి 31లోగా క్రమబ ద్ధీకరించుకునే అవకాశం కల్పించింది. ఎల్ఆర్ఎస్‌కు ధరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వ, అసైన్డ్, దేవాదాయ భూములు, వక్ఫ్ భూములు, చెరువు శిఖం భూములలో ఉన్న లే అవుట్లకు అనుమతి ఇవ్వకూడదని, వాటిని స్కీంలో నుంచి తొలగించారు. కోర్టు కేసుల్లో ఉన్న భూములకు సైతం ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు అనుమ తించలేదు. కొన్ని చోట్ల ప్రభుత్వ భూములను ఆక్రమించి లే ఔట్‌లను వేయడంతో ప్రభుత్వ భూములను, చెరువు శిఖం భూములను కాపాడేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కేవలం అనుమతి లేని లే ఔట్లను మాత్రమే ఎల్ఆర్ఎస్ స్కీం ద్వారా రెగ్యులరైజేషన్ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066